విశాలాంధ్ర



ఏలూరు
పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 05 మే 2024 8 పేజీలు

ప్రణాళికతో పోస్టల్ బ్యాలెట్

- ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద రద్దీ లేకుండా ఏర్పాట్లు
- పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి నివాస్

విశాలాంధ్ర - కాకినాడ : సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం అవుతున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి జె. నివాస్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గానికి సంబంధించి రాయుడిపాలెం ఏపీఎస్పీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిమిత్తం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి జె నివాస్ అధికారులతో కలిసి పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించి, ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చిన పోలింగ్ సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అచ్చంపేట ఆదికవి నన్నయ యూనివర్సిటీ పీజీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన కాకినాడ రూరల్ నియోజకవర్గం ఈవీఎం, వీవీప్యాట్స్ కమీషనింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేటి నుంచి 8వ తేదీ వరకు ఐదు రోజులు పాటు ఎన్నికల ప్రక్రియలో విధులు నిర్వర్తిస్తున్న పోలింగ్ సిబ్బందికి ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా జిల్లాలో మొత్తం 18,715 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును

▶మిగతా 2లో..

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

ఏలూరు అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-ఏలూరు: ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని, ఏలూరులో తనను గెలిపించి నగర అభివృద్ధికి సహకరించాలని సీపీఐ ఏలూరు నియోజకవర్గ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం స్థానిక వంగాయగూడెం సెంటర్, అరుంధతి పేట, గులాబీ తోట, మరడాని రంగారావు కాలనీ, శివనగర్, సాయి నగర్, కొత్తూరు ఇందిరమ్మ కాలనీ,బూరాయి గూడెం, తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో పాలిస్తున్న బిజెపి సర్కారు సంపన్నుల కోసం మాత్రమే పాలన చేస్తున్నదని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని మార్చడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తెలిపారు. కోర్టులను ఆధీనంలో ఉంచుకొని ఇష్టాను రీతిగా వ్యవహరిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన పార్టీలు అన్ని అంశాల్లోనూ బిజెపితో అంటకాగు తున్నాయని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను, వైసీపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఏలూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న కావూరి లావణ్య కు హస్తం గుర్తుపై, తనకు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి చట్టసభలలో పేదల సమస్యల వాణిని వినిపించే అవ కాశం కల్పించాలని కోరారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి రహిత సంక్షేమం అమలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలను పేపర్లపై ప్రచురించి ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నారని, ఈ ఐదు సంవత్సరాల కాలంలో పెంచిన నిత్యావసర ధరలు, పన్నులు, రిజిస్ట్రేషన్ రూపంలో ప్రజల నుండి జగన్ దోచుకున్న వివరాలను కూడా ప్రచురించాలని డిమాండ్

▶మిగతా 2లో..

మెగా డీఎస్సీపై తొలి సంతకం

నూజివీడు ప్రజాగళంలో చంద్రబాబునాయుడు

విశాలాంధ్ర -నూజివీడు : తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడంతోనే మొదటి సంతకం మెగా డీఎస్సీ పైన, రెండో సంతకం జగన్ తీసుకొచ్చిన నల్ల చట్టం ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం నూజివీడులో ప్రజాగళం సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న చంద్రబాబు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసి సంవత్సరానికి నాలుగు లక్షలు చొప్పున ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పన చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భూమిపై జగన్ కన్ను పడిందని, భవిష్యత్తులో భూ రికార్డులు ఇవ్వ కుండా జిరాక్స్ కాపీ ఇవ్వడానికి చట్టం తెచ్చారని ప్రజలకు జిరాక్స్ ఇచ్చి రికార్డులు తారు మారు చేస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అమరావతిని రాజధాని చేసి ప్రపంచ పటంలో ఉంచాలని తాను ప్రయత్నిస్తే జగన్మోహన్‌రెడ్డి మూడుముక్క లాటలాడి అమరావతిని సర్వనాశనం చేశాడన్నారు. సంపద సృష్టించి

▶మిగతా 2లో..

ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. జిల్లాలో ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు, సిబ్బంది, పోలీసులు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర సేవల విభాగం సిబ్బంది వారు పనిచేసే మండలానికి సంబంధించి ఆయా నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈనెల 5 తేదీ కూడా వారు పనిచేసే నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వినియోగించుకోవచ్చున్నారు.

చురుగ్గా ఓటరు స్లిప్పుల పంపిణీ

జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును కలిగి ఉన్న ప్రతి ఒక్క ఓటరుకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ పంపిణీ కోసం 1577 మంది బి ఎల్ వో ల ద్వారా చర్యలు తీసుకున్నట్టు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కే. మాధవీలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్క ఓటరుకు తాను ఓటు వేసే పోలింగ్ కేంద్రం, ఓటరు సమగ్ర సమాచారం, ఓటు హక్కును వినియోగించుకునే విధానం పై సమా చారం ఇవ్వనున్నట్టు తెలియ చేశారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 16,23,149 మంది ఓటర్లు ఉండగా, అందులో 15,96,946 మంది ఓటర్లకు చెందిన ఓటర్ స్లిప్స్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుంచి జిల్లాకు రావడం జరిగిందని పేర్కొన్నారు. వాటిలో శుక్రవారం వరకు 6,20,694 మందికి ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారన్నారు. ఇంటింటి సందర్శన సమయంలో బి ఎల్ వో ద్వారా ఓటర్ సమాచారం స్లిప్‌లద్వారా అందచేసి, మార్గ దర్శకాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

- 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు
- జిల్లా ఎన్నికల అధికారి సుమిత్‌కుమార్

విశాలాంధ్ర- భీమవరం: సార్వత్రిక ఎన్నికల విధుల్లో, అత్యవసర సర్వీసుల్లో పాల్గొనే వారు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఓటు కలిగి ఉండి ఉదాహరణకు భీమవరంలో ఓటర్‌గా వుండి నర్సాపురంలో పనిచేస్తున్న ఉద్యోగి భీమవరంలోనే తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుం దని తెలిపారు. ఇతర జిల్లాలో ఓటు వున్నవారు ప్రస్తుతం జిల్లాలోని ఏ నియోజక వర్గంలో పని చేస్తున్నారో ఆ నియోజకవర్గం ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుం దని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు ఫారం 12-డిలో దరఖాస్తు సమర్పించిన అన్ని కేటగిరీల ఉద్యోగులు మే 6, 7 తేదీలలో ఓటును వినియోగించు కోవచ్చునని తెలిపారు. 6, 7 తేదీలలో ఓటును వినియోగించుకొని వారు 7వ తేదీ తర్వాత కూడా రిటర్నింగ్ అధికారి కార్యాల యాలకు వచ్చి పోస్టల్ వినియోగించుకోవచ్చునని తెలిపారు.

గడప గడపకు ప్రచారం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్నీడి శేఖర్ బాబ్జి స్థానిక శివాలయం వీధి, కుంచనపల్లి గవర్నమెంట్ హాస్పటల్ వెనుక గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సంద

ర్భంగా బాబ్జి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వల్లే రాష్ట్రం, తాడేపల్లిగూడెం అభివృద్ధి చెందుతుందన్నారు.సరైన నాయకుడు ఎంచుకుంటేనే సమాజం బాగుంటుందని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని,అభివృద్ధి చేసే నాయకున్ని ఎంచుకోవాలని కోరారు.

ఫ్యాను గుర్తుకు ఓటేయండి...

అభివృద్ధికి పట్టం కట్టండి

విశాలాంధ్ర - గణపవరం: ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి అభివృద్ధికి పట్టం కట్టండి జగనన్న పాలనలో ఇంటింటికీ సంక్షేమ లబ్ది చేకూరిందని ప్రజలకు వివరిస్తూ జగనన్న మేనిఫెస్టోను తెలియజేస్తున్న ఉంగుటూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల శ్రీ వాసరావు (వాసుబాబు)

అన్నారు. శనివారం ప్రజలు మద్దతు కోరుతూ మరింత మెరుగైన పాలన,అభివృద్ధి, మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి ఫ్యాను గుర్తుకే ఓటేయమని ప్రజలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అభ్యర్థించారు. ఎంపీపీ దండు వెంకట రామరాజు (అర్ధవరం రాము), జడ్పీటీసీ సభ్యులు దేవరపు సోమలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ దండు రాము, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేశారు.

సమ్మర్ క్యాంపు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : మాస్టర్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో మెగా సమ్మర్ క్యాంపు శనివారం స్థానిక మాస్టర్స్ చెస్ అకాడమీ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ క్యాంపులో నాలుగు సంవత్సరాల చిన్నారుల నుండి 70 సంవత్సరాలు వృద్ధులు కూడా పాల్గొన్నారు. ఈ

సందర్భంగా అకాడమీ సెక్రెటరీ కం కోచ్ ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపు జూన్ 9 వరకు ఉంటుందన్నారు. చదరంగంలో మెళకువలను జాతీయ స్థాయి క్రీడాకారులచే చదరంగం మెళకువలు నేర్ప బడతాయని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని తద్వారా పిల్లల్లో సృజనాత్మక మరియు నైపుణ్యం పెరుగు తాయని మేధస్సు ఇంప్రూవ్ అవుతుందని అన్నారు. ఈ క్యాంపులో హైదరాబాద్ నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చిన్నారులు చదరంగంలో పాల్గొని మెళకువలు నేర్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ వైస్ ప్రెసిడెంట్ సత్తి నాగేందర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ వై డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

విశాలాంధ్ర - గణపవరం: ప్రతిపక్ష నేతలు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిమ్మగడ్డ రమేష్ చేసిన కుట్రలకు నిరసనగా గ్రామంలో ఏడు గురు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. గణపవరం మండలం వెంకట్రాజపురం

గ్రామంలో పనిచేస్తున్న వలంటీర్లు అందరు రాజీనామా చేసి గ్రామపంచాయతీ సర్పంచ్ కి అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ అవ్వతాతలకు ఇంటి వద్దకు పెన్షన్ అందించకుండా చంద్రబాబు కష్టాలకు గురిచేశాడని, చంద్రబాబు చేసిన కుట్రలు ప్రజలకు వివరించడానికి వలంటీర్లు రాజీనామా చేసారని గ్రామ సర్పంచ్ సురేష్ పేర్కొన్నారు.

పట్టిసీమలో పోలింగ్ స్టేషన్ పరిశీలన

విశాలాంధ్ర-పోలవరం: పోలవరం మండలం పట్టిసీమలోని 271, 272 పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.ఏ. రామన్, జిల్లా పోలీసు పరిశీలకులు టి. శ్రీధర్ అధికారు లతో కలిసి శనివారం పరిశీలిం చారు. ప్రజలు ఓటు హక్కును వినియో గించుకు నేందుకు వీలుగా ఎన్నికల సంఘం నిబంధ నల మేరకు పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్, టాయిలెట్, ఇంట ర్నెట్ వంటి కనీస ప్రాథమిక సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్‌కు పరిసరా లలో ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగ కుండా ప్రతీ ఓటరు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసు కోవాలని వారు అధికారులను ఆదేశించారు. పరిశీలకుల వెంట రెవిన్యూ, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

1,70,198 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- రైతులకు ఇంతవరకు రూ. 238.22 కోట్లు చెల్లింపు
- జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో నేటి వరకు 13,006 మంది రైతుల వద్ద నుండి 337.07 కోట్ల రూపాయల విలువైన 1,70,198 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సంబంధిత వివరాలు ఆమె తెలియజేస్తూ ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియ ప్రారంభించబడి ఇప్పటి వరకు జిల్లాలో 17 మండలాలైన భీమడోలు, దెందులూరు, ఏలూరు ,నిడమర్రు ,పెదపాడు, పెద్దవేగి, ఉంగుటూరు, ద్వారకాతిరుమల, జంగారెడ్డి గూడెం, కొయ్యలగూడెం, పోలవరం, టీ నర్సాపురం లింగంపాలెం కామవరపుకోట నూజివీడు ముసునూరు, చింతలపూడి 107 రైతు భరోసా కేంద్రాల్లోని 24,461 మంది రైతులకు చెందిన 1,88,056 మెట్రిక్ టన్నుల ధాన్యంను నమోదు చేసుకున్నా రన్నారు. మిగిలిన మూడు మండలాలైన టీ నర్సాపురం, బుట్టాయిగూడెం, ఆగిరిపల్లి 18 రైతు భరోసా కేంద్రాల్లో వరి పంట కోతలు మరియు ఆరబెట్టుకునే దశలో ఉన్నదని తెలిపారు. ఇప్పటి వరకు 49 లక్షల గోనె సంచులను సమకూర్చడం జరిగిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణా లకు అనుగుణంగా సిద్ధంచేసుకొని కనీస మద్దతు ధర కామన్ రకం క్వింటాళ్లకు రూ. 2,183, గ్రేడ్-ఎ రకానికి రూ. 2,203 పొందవచ్చన్నారు. జిల్లాలో ధాన్యం కొను గోలులో ఏమైనా ఇబ్బందులు ఎదురుకొన్నచో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం కు తెలియజేయవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. 08812-230448, 770200 3584,756956 2076,7569597910 ఫోన్ నెంబర్లకు రైతులు ఫిర్యాదు చేయవచ్చునన్నారు.

పోస్టల్ బ్యాలెట్ (1వ పేజీ తరువాయి)

వినియోగించుకోనున్నారని కలెక్టర్ తెలి పారు. ఫెసిలిటేషన్ సెంటర్‌ల వద్ద ఏటువంటి రద్దీ లేకుండా ప్రణాళిక ప్రకారం 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కాకినాడ రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఇట్ల కిషోర్, జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి జి. శ్రీనివాసరావు ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

తొలి సంతకం (1వ పేజీ తరువాయి)

ఆదాయాన్ని పెంచడంతోపాటు పేదలకు పంచే బాధ్యత తనదన్నారు. నూజివీడు ఎమ్మెల్యే మాఫియా ద్వారా ఇసుక,క్వారీలు దోచుకుంటున్నారని ఏ కాంట్రాక్టు చేసినా కమీషన్ ఎమ్మెల్యేగా మారారని అన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పూర్తయితే నూజివీడు నియోజక వర్గంలో సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసే బాధ్యత తనదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో నూజివీడు ఎమ్మెల్యే అభ్యర్థిగా కొలుసు పార్థసారధిని, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా పుట్టా మహేష్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

గెలిపించండి (1వ పేజీ తరువాయి)

చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామమోహనరావు మాట్లాడుతూ ఏలూరు నగరంలో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే నగర అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ ప్రచారంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, కొండేటి బేబీ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, సిపిఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ, కొల్లూరి సుధారాణి, సమితి సభ్యులు గేదెల నాగేశ్వరరావు, కడుపు కన్నయ్య, గొర్లి స్వాతి, లక్ష్మి, కార్తీ, సాయన బాలు, అభిలాష్, సిపిఎం నగర కార్యదర్శి పళ్లెం కిషోర్, జగన్నాథం, మంచెల్ల ఇస్సాకు, కాంగ్రెస్ సేవాదళ్ సుబ్బారావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అతుల్ కుమార్ అంజన్ మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర - కామవరపుకోట: ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అతుల్ కుమార్ అంజన్ మృతికి సీపీఐ కామవరపుకోట మండల కార్యదర్శి టీవీఎస్ రాజు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్నదాతలైన రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అతుల్‌కుమార్ అంజన్ తనదైన ప్రత్యేక శైలిలో దేశ వ్యాప్తంగా ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. ఆయన కేంద్ర ప్రభుత్వ వెన్నులో వణుకు పుట్టించే రీతిలో రైతన్న ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి చలమాల శ్రీనివాసరావు, మీనుగుల దుర్గారావు, జి. సత్యనారాయణ, పి.రాములమ్మ, పోరాట సమితి నాయకులు నల్లమోతుల శ్రీనివాసరావు, హ్యూమన్ రైట్స్ శెట్టి నాగ బాలాజీ, మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కరేటి నరసింహులు, బొడ్డు సిద్ధు, అతుల్ కుమార్ అంజన్ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

డిఎన్నార్‌కు స్వల్ప అస్వస్థత

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డిఎన్నార్) అస్వస్థతకు గురయ్యారు. తెల్లవారు జామున గుండె పోటు రావడంతో స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా విజయవాడ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, ఎలాంటి

కథనాలు, వదంతులను నమ్మవద్దని, రెండు రోజులు రెస్ట్ తీసుకుని యధావిధిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఎమ్మెల్సీ జయమంగళ తెలిపారు. విజయవాడ ఆయుష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డిఎన్నార్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆయుష్ ఆసుపత్రి మెడికల్ అధికారి కే ఎల్ వి ప్రసాద్ తెలిపారు. వడదెబ్బకి గురవ్వడం వలన అస్వస్థకు గురైనట్లు పేర్కొన్నారు.

ప్రచారం చేస్తున్న వ్యక్తిపై దాడి

విశాలాంధ్ర - లింగపాలెం : భోగోలులో టిడిపి తరపున ఎన్నికల ప్రచారం చేస్తున్న యస్. తిరుపతిస్వామి పై వరిగాంజి నాగరాజు దాడి చేశాడని ఫిర్యాదు రావడంతో ధర్మాజీగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. తనకున్న అనుమతితో ప్రచార రథంపై ఉండి మైక్ లో ప్రచారం చేస్తుండగా ఈదాడి జరిగిందని ఫిర్యాదుదారుడు ఆరోపించాడు. తనపై దాడి చేసి ప్రచార రథానికి ఉన్న టిడిపి అభ్యర్థుల ఫ్లెక్సీలను ధ్వంసం చేశాడని ఫిర్యాదులో తెలిపాడు.

అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెంలో వి.రామ్ కుమార్ (23) ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగు చూసింది. గ్రామం లోని పెద్ద చెరువు వద్ద పురుగు మందు తాగి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ధర్మాజీగూడెం పోలీసులు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-లింగపాలెం: ఆశన్న గూడెంలో 9మంది వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. వీరి రాజీనామాలను ఆమోదించినట్లు ఎంపీడీవో రాంబాబు తెలిపారు. ఇప్పటివరకు లింగపాలెం మండలంలో 82 మంది వలంటీర్లు రాజీనామా చేశారని ఈయన తెలిపారు.

నూరుశాతం హోం ఓటింగు

విశాలాంధ్ర-లింగపాలెం: కొత్తగా ప్రవేశపెట్టిన హోం ఓటింగ్ చింతలపూడి నియోజకవర్గంలో నూరు శాతం జరిగిందని నియోజకవర్గ ఎన్నికల సహాయ అధికారి గోపాలకృష్ణ తెలిపారు. నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని 120 మందిని గుర్తించామని ఈయన తెలిపారు. శుక్ర,శని వారాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే ప్రక్రియను ఎన్నికల నిబంధన ప్రకారం చేపట్టామని ఈయన అన్నారు. వీరిలో 85 ఏళ్ల వయస్సు పైబడిన వారు62మంది వికలాంగులు 58 మంది ఉన్నారని తెలిపారు. వీరంతా పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు.

హెచ్ఓడి సుధాకర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-ఏలూరు: కె.ఎ.హెచ్.ఎల్. డిగ్రీ కాలేజీలో స్టాటిస్టిక్స్ విభాగాధిపతి(హెచ్ ఓ డి) గా పని చేస్తున్న పల్లికొండ సుధాకర్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి స్టాటిస్టిక్స్ విభాగంలో డాక్టరేట్ పొందారు. కే ఏ హెచ్ ఎల్ డిగ్రీ కళాశాల అధ్యక్షులు డాక్టర్ యార్లగడ్డ జగన్మోహనరావు ,సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వి. మురళీ మోహనరావు, కాకర్ల వేణు బాబు,కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్. గోపీకృష్ణ, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సుధాకర్‌ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ డాక్టరేట్ పొందిన సుధాకర్‌ను అభినందించారు. కొత్తగా ప్రవేశ పెట్టిన డిగ్రీ విద్యావిధానంలో డిగ్రీ హానర్స్ (4 ఏళ్ళ డిగ్రీ)విద్యను బోధించడానికి డాక్టరేట్ అర్హత వుండేలా సిబ్బందిని ప్రోత్సహిస్తామని, మిగతా సిబ్బంది కూడా డాక్టరేట్ పొందాలని ఆకాంక్షించారు. పల్లికొండ సుధాకర్ మాట్లాడుతూ నేను గత 15 సం.లుగా కే ఏ హెచ్ ఎల్ డిగ్రీ కాలేజీలో పని చేస్తున్నందుకు ఆనందంగా వుందన్నారు. డాక్టరేట్ పొందడానికి ఎంతగానో సహకరించిన కాలేజీ యాజమాన్యానికి, ప్రిన్సిపాల్‌కు, తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగులకు సౌకర్యాలు

విశాలాంధ్ర-దెందులూరు : పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కు వినియోగించు కునే ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. వట్లూరులోని సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో ఏర్పాటుచేసిన దెందులూరు నియోజకవర్గం పోస్టల్ ఫెసిలిటేషన్ కేంద్రంను శనివారం కలెక్టర్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పిస్తున్నామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం పోస్టల్ ఫెసిలిటేషన్ కేంద్రంను వట్లూరులోని సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ, పోలీసు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర -ఉండి : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కంచుకోట అయిన ఉండి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని మాట తప్పని మడమ తిప్పని నాయకుడిగా ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పివిఎల్ నరసింహారాజు సోదరుడు పెనుమత్స గోపాలకృష్ణమరాజు, ఉండి నియోజకవర్గ మీడియా ఇన్చార్జ్ పాతపాటి వర్మ అన్నారు. ఉండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అధికారంలోకి వచ్చిన తర్వాత తూచా తప్పకుండా అమలు చేశారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందాయన్నారు. 2014 ఎన్నికల్లో ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కి ప్రజలను నిలువెత్తు మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జెడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ మహంకాళి, ఉండి సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉండి వైస్ సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ వర్మ, అగ్రహారం సర్పంచ్ సూరవరపు కనకదుర్గ వెంకటాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ తులసి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తణుకు : తెలుగుదేశం కూటమి మేనిఫెస్టో మహిళల్ని బాగా ఆకట్టుకుంటోందని తణుకు మాజీ ఎమ్మెల్యే, టిడిపి జనసేన బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ సతీమణి కృష్ణ తులసి అన్నారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళా శక్తి కింద అందిస్తున్న హామీలకు స్త్రీ లంతా జేజేలు పలుకుతున్నా రని ఆమె వివరించారు. తణుకు నియోజకవర్గంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి కృష్ణ తులసి మాట్లాడుతూ సంక్షేమం పేరుతో వైసిపి ఆడుతున్న డ్రామాలను బయటపెట్టారు. పది రూపాయలు ఇచ్చి. వంద రూపాయలు లాగేస్తున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పోయాయని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మానవ సేవే మాధవ సేవ

విశాలాంధ్ర-టి నరసాపురం: మానవ సేవే మాధవ సేవ సామాజిక వేత్త వైసిపి నాయకులు పెండ్యాల అభిషేక్ బాబు అన్నారు. బొర్రంపాలెం గ్రామంలో అభిషేక్ బాబు ఆర్థిక సహాయంతో ఉపాధి హామీ పథకం కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న గుమ్మళ్ళ నాగయ్య కు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఆపదలో వున్న వారిని ఆదుకోవాలని తెలిపారు. వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించడానికి ఉపాది హామీ పథకం కూలీలకు పది రోజుల పాటు మజ్జిగ అందజేయ నున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్రె జక్కయ్య, బత్తుల రమేష్,గుండె చిట్టియ్య, కొనకళ్ళ సర్వేశ్వరరావు, నల్లమెల్లి శ్రీను,నల్లమెల్లి వీర్రాజు, పాలం వెంకటేశ్వరరావు, రాజబోయిన రమేష్,ముల్కి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలతో కలిసి కూలీగా..ఎమ్మెల్యే నిమ్మల ప్రచారం

విశాలాంధ్ర -పోడూరు : పాలకొల్లు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి నిమ్మల రామానాయుడు శనివారం వినూత్న శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కూలీలతో కలిసి కూలీగా మారి కాలువ బాగుచేత, ధాన్యం బస్తాల ఎగుమతి పనులను కార్మికులతో కలిసి చేశారు. అందర్నీ పలకరిస్తూ కూటమి ప్రభుత్వంలో అమలు జరిగే పథకాలు వివరిస్తూ సేవకునిగా పనిచేస్తున్న తనను మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. దారి పొడవునా ప్రజలను, వ్యవసాయ కూలీలను, కార్మికులను, రైతులు, మహిళలను పలకరిస్తూ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టైగర్ ఆఫ్ మైసూర్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: మైసూర్ పులి, మైసూర్ పాలకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు టిప్పు సుల్తాన్ 225 వర్ధంతి పురస్కరించుకొని ప్రముఖ చరిత్రకారుడు సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన టైగర్ ఆఫ్ మైసూర్ - టిప్పు సుల్తాన్ ఆంగ్ల పుస్తకాన్ని శనివారం ముస్లిమ్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్వహించింది. ఈ సందర్భంగా ముస్లిం జెఏసి కన్వీనర్ ముహమ్మద్ సిద్దీఖ్ మాట్లాడుతూ టిప్పు సుల్తాన్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, దేశాన్ని బ్రిటిష్ వారిని ఎదిరించిన ధీశాలని కొనియాడారు. బ్రిటీష్ వారితో అనేక యుద్ధాలు చేసి చివరకు బ్రిటిష్ వారితో పోరాడుతూనే మే 4 వ తేదీన ఆయన అమరుడయ్యారని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడ న్నారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఫర్హాన్, ఉపాధ్య క్షులు ఎం.ఎం. పాషా, ఎస్.ఐ.ఓ. పట్టణ అధ్యక్షుడు ఎం.డి. ఆమీన్, వెల్ఫేర్ పార్టీ జిల్లా ఆర్గనైజర్ అడ్వకేట్ మునవర్, తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **Adabala Siva, S/o. Suryaprakasa Rao,** R/o. Mission Hospital Road, Bhimavaram, West Godavari District.

Name of Political party : **Independent**

Name of Election : **General Election to the House of People. (Parliament 2024)**

Name of Constituency : **09 Narsapuram Parlimentary constituency.**

I, **Adabala Siva**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal anticedents.

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of cases(s)	Section(s) of Acts concerned the brief description of offence(s)
1	3rd Additional Metro Politan Magistrate court, Vijayawada	FIR No. 583/2019 of Satyanarayanapuram Police station, (C.C.No.176/2019). Dt.23-03-2019	Trial is pending	U/s 353, 341, 290, 188 R/w 149 of IPC and Sec.32 of Police Act.
2	3rd Additional chief Metro Politan Magistrate court, Vijayawada	FIR No. 317/2018 of Governorpeta Police station, Vijayawada (C.C.No.578/2019). Dt.30-03-2019	Trial is pending	U/s 341, 353, 188 R/w 143 R/w 149 of IPC

Sd/- Adabala Siva

This may be published in Newspapers and TV from the day following the last date for Withdrawal of candidature and up to two days before the date of poll

FORMAT C-1

(For candidate to publish in news papers,TV)

Declaration about criminal cases

(As per the judgement dt.25-09-2018 of the Hon'ble Supreme court in WP (Civil) No.536/2011(Public interest foundation and others Vs Union of India and another)

Name and address of Candidate : **KAMINENI SRINIVAS**

Name of Political Party : **BHARATIYA JANATA PARTY**

(Independent Candidates should write "independent" here)

Name of the Election : **GENERAL ELECTIONS -2024**

*Name of the Constituency : **73 KAIKALUR ASSEMBLY CONSTITUENCY**

I, **KAMINENI SRINIVAS,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Not applicable	266/2021 P.S.Kavali (Rural) Nellore(Dt)	only in the FIR stage	U/S 341, 143, 269, 270, 271, 188, 290, r/w 149IPC, Break the rules of covid & voilation of traffic rules with much noise

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & Date(s) of order(s)	Description of offence (S) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not applicable	Not applicable	Not applicable

* కైకలూరు బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌పై నెల్లూరు జిల్లా కావలి P.S లో సిరిపురం కోవిడ్‌రూల్స్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినట్లు ఎఫ్ఐఆర్ 266/2021 కేసు నమోదు చేయబడినది. ఇంతవరకు ఎటువంటి యాక్షన్ దానిమీద లేదు .

Sd/- KAMINENI SRINIVAS
73-KAIKALUR ASSEMBLY CONSTITUENCY
BHARATIYA JANATA PARTY

పోస్టల్ బ్యాలెట్ సరళిని పరిశీలించిన చింతమనేని ప్రభాకర్

విశాలాంధ్ర-పెదపాడు: వట్లూరులోని సి.ఆర్.ఆర్. మహిళా కళాశాలలో జరుగు తున్న పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల సరళిని దెందు లూరు నియో జకవర్గ ఎన్.డి.ఎ. కూటమి అభ్యర్థి చింతమనేని

ప్రభాకర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను చింతమనేని ప్రభాకర్ దృష్టికి ప్రభుత్వ ఉద్యోగులు తీసుకువచ్చారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి లావణ్య వేణి దృష్టికి ఉద్యోగుల ఓటింగ్ ప్రక్రియ సమస్యలను తీసుకువెళ్లారు.ఓటర్ల పూర్తి వివరాలు నమోదు చేసుకుని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే అన్ని చర్యలు చేపడతామని ఎన్నికల అధికారి తెలిపారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - నిడమర్రు: కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వ హించారు. శని వారం నిడమర్రు మండ లం భువనపల్లి గ్రామంలో ఉంగు టూరు నియో జకవర్గ కూటమి అసెంబ్లీ అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి గ్రామస్తులు ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి కూటమి పార్టీల మేనిఫెస్టో వివరించారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మరాజును, సైకిల్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గం జనసేన - టీడీపీ - బీజేపీ శ్రేణులు, మండలాల అధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమిల నాయ కులు, కార్యకర్తలు శనివారం ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు. తారక రామా నగర్‌లో ఇంటిం టికి వెళ్లి సైకిల్ గుర్తుకు, గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిం చారు. ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమిల పార్టీలు అధికారంలోకి రావాలన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆమె తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, చోడి పిండి సుబ్రహ్మణ్యం, చెప్పుల మధు, ఆకుల అరుణ, నల్లపర్తి. రూన్సీ రాణి, బెల్లాని శ్రీనివాస్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పండుటాకుల పింఛను కష్టాలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1 వ తేదీన వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, చేతి వృత్తుల వారికి, ఒంటరి మహిళలకు, అందచేసే పింఛన్లకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గత ఏప్రియల్ నెలలో సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. మే నెల వచ్చేసరికి రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులలో, పోస్ట్ ఆఫీస్ లలో నగదును జమ చేయడంతో బ్యాంకుల చుట్టూ, పోస్ట్ ఆఫీసుల చుట్టూ, వృద్ధులు, వితంతువులు, చేతి వృత్తుల వారు, ఒంటరి మహిళలు, పింఛన్లు తీసుకోవ డానికి తిరుగుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఎండ తీవ్రత రోజురోజుకు విపరీ తంగా పెరగడం వలన, పింఛన్లు తీసుకునే లబ్ధిదారులు పలు ఇబ్బందులకు గురవు తున్నారు. పింఛన్లు తీసుకోవడానికి బ్యాంకుల వద్దకు వెళ్లి గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుందని పింఛన్ దారులు పేర్కొంటున్నారు.

కొయ్యలగూడెం మండలంలో మొత్తం 10468 మంది పింఛన్లు తీసుకోగా ఇందులో 2,418 మందికి సచివాలయ అధికారులు నడవలేని స్థితిలో ఉన్న వారికి ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. బ్యాంకులలో పింఛన్లు నగదు తీసుకునే పింఛన్ దారులు రోజుకు సగటున 100 నుంచి 150 మంది వరకు బ్యాంకుల చుట్టూ, పోస్ట్ ఆఫీసులో చుట్టూ తిరగాల్సిందే! ఏది ఏమైనా సరే వచ్చే నెలకు పింఛన్లు పంపిణీ చేసే విధానాన్ని, ప్రభుత్వం పింఛన్ తీసుకునే ప్రక్రియ మారిస్తే బాగుంటుందని పింఛన్ దారులు కోరుతున్నారు.

టీడీపీని గెలిపించండి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : మే 13 వ తేదీన జరగబోయే సాధారణ ఎన్నికల్లో టీడీపీ ని గెలిపించాలని చింతలపూడి నియోజకవర్గ మీడియా కన్వీనర్ చెరుకూరి శ్రీధర్ కోరారు. పట్టణంలోని 7,8 వార్డులలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి, జనసేన తెలుగుదేశం ఉమ్మడి మేనిఫెస్టో లోని పథకాలను ఓటర్లకు వివరించారు. చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ ను, ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన,బీజేపీ నాయ

కులు తెలగారపుజ్యోతి, గుమ్మడి ప్రసాద్, కరటూరి రమాదేవి,వలవల తాతాజీ, చెరుకూరి శ్రీధర్, యాకోబు, షేక్ హసీనా, పాతూరి అంబేద్కర్, సాయి, నిట్టా రామ్ కుమార్, తోట కృపావరం ,అన్వర్ గోపీ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.330 కోట్లతో చాట్రాయిలో సంక్షేమం, అభివృద్ధి

నూజివీడు ఎమ్మెల్యే ప్రతాప్

విశాలాంధ్ర - చాట్రాయి : ఎన్నడూ లేని విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని నూజివీడు వైసీపీ అభ్యర్థి సభ్యులు మేకా వెంకట అప్పారావు తెలిపారు. శనివారం చాట్రాయి మండలం సోమవారం కొత్తగూడెం మర్లపాలెం తదితర గ్రామాలలో వైఎస్సార్ పార్టీ చాట్రాయి మండల కమిటీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. ఈసందర్భంగా జరిగిన సభలలో ప్రతాప్ మాట్లాడుతూ. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా ఒక చాట్రాయి మండలంలోని వేలాది మందికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందజేశామని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశి రెడ్డి రాఘవరెడ్డి

సోమవారం సర్పంచ్ ఉప్పల శోభన్ బాబు కొత్తగూడెం సర్పంచ్ చల్లగుండ్ల వెంకటేశ్వరరావు వైసీపీ మండల అధ్యక్షులు మిద్దే బాలకృష్ణ, మండల నాయకులు, వివిధ గ్రామాల కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గ్రంధినే ఎన్నుకుందాం

విశాలాంధ్ర -భీమవరం టౌన్: ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందుకున్న కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాయని, మరోసారి రాష్ట్రంలో జగన్, భీమ వరంలో గ్రంధి శ్రీనివాస్‌ను గెలిపించుకోవాలని మాజీ కౌన్సిలర్ నందమూరి ఆంజనేయులు, వారి మిత్ర బృందం అన్నారు. శనివారం స్థానిక 16వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరినీ తన సొంత మనిషిలా ప్రాధాన్యత కల్పించే గ్రంధి శ్రీనివాస్ భీమవరం ప్రజలంతా అండగా నిలవాలని, ఐదేళ్లుగా జగనన్న అందించిన సంక్షేమ పథకాలు పొందిన కుటుంబాలన్నీ ఎంతో ఆనందంగా ఉన్నాయని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవాలని, భీమవరంలో శ్రీనివాస్‌ను ఎమ్మెల్యేగా చేసుకోవాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సేవలందించిన జగన్‌ను గెలిపిస్తేనే సంక్షేమ పథకాలు అందుతాయని గుర్తు చేశారు. నియోజక అభివృద్ధికి అత్యధిక నిధులు సమకూర్చిన సిఎం జగన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో కొమ్ము శ్రీనివాస్, బోణము సురేష్, వంగా సతీష్, చెన్నంశెట్టి శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చమర గీతం పాడాలి

విశాలాంధ్ర-టి నరసాపురం : రాష్ట్రంలో అరాచక పాలనకు చమర గీతం పాడాలని ఎన్డీయే కూటమి ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్, కూటమి పోలవరం నియోజకవర్గం అభ్యర్థి చిర్రి బాలరాజులు అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బొర్రంపాలెం అడ్డరోడ్డు నుండి తిరుమల దేవిపేట,

టి నరసాపురం,అప్పలరాజు గూడెంల మీదుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతలపూడి ఎత్తు పోతల పథకం పూర్తి కావాలన్నా, ఈ ప్రాంతానికి విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు రావాలన్నా ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఏలూరు పార్లమెంటు అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ ఎన్నికల గుర్తు సైకిల్, పోలవరం నియోజకవర్గం కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు ఎన్నికల గుర్తు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. ఈకార్యక్రమంలో టిడిపి పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు అడపా నాగరాజు,జయ్యవరపు శ్రీరామమూర్తి,నల్లూరి వెంకట చలపతి రావు,నాయుడు రామ కృష్ణా రావు గౌడ్, ఘంటా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దెందులూరు నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ విజయవంతం

విశాలాంధ్ర- దెందులూరు: ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ద్వారా తమ ఓటుహక్కు వినియోగం మంచి వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ విజయవంతం అయిందని జిల్లా జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి బి. లావణ్యవేణి తెలిపారు.

శనివారం దెందులూరు నియోజకవర్గానికి సంబంధించిన ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ వినియోగం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడిందని అన్నారు.

దెందులూరు నియోజకవర్గంలో పనిచేస్తున్న సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అత్యవసర శాఖలకు సంబంధించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నారని ఆమె తెలిపారు.

ఎటువంటి రద్దీలేకుండా టోకెన్ విధానంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ విజయవంతం అయిందని రిటర్నింగ్ అధికారి బి. లావణ్యవేణి తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు నిర్వహించారు. పోలింగ్ విధులు నిర్వహించే జగ్గంపేట నియోజకవర్గంలోని పిఓ, ఏపిఓ, ఓపిఓలకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కార్యక్రమం 4వతేదీ నుండి 6వ తేదీ వరకు జరుగనుంది. జగ్గంపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎమ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో శనివారం ఎన్నికలు జరిగాయి. దీనిలో భాగంగా పిఓ, ఏపిఓ విధులు నిర్వహించే ఉద్యోగులు ఓట్లు వేశారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను అసిస్టెంట్ జిల్లా కలెక్టరు పరి శీలించారు. టీడీపీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ, బీఎస్పీ అభ్యర్థి జుత్తుక నాగేశ్వరరావు ఈఓటింగ్ పక్రియను పరిశీలించారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగించుకోవాలి

ఆర్వో చైతన్యవర్షిణి

విశాలాంధ్ర - రాజానగరం : సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్‌ను ప్రతిఒక్క అధికారి సద్వినియోగం చేసుకోవాలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్వో) ఎ.చైతన్య వర్షిణి అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరం ఆర్వో కార్యా లయంలో శనివారం ఆర్వో మాట్లాడుతూ రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల విధులు నిమిత్తం విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు(పివో) అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు (ఎపివో),ఇతర పోలింగ్ అధికారులు కోసం రాజానగరం మండ లంలోని పాలచర్ల గ్రామం సమీపం లోని బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో పోస్టల్ బ్యాలట్ సిద్దం చేశామన్నారు.ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పోస్టల్ బ్యాలట్ అందుబాటులో ఉంటుందని చెప్పారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం 16వ డివిజన్‌కు చెందిన పలువురు టీడీపీ నుంచి వైకాపాలోకి చేరారు. 16వ డివిజన్ వీరభద్రనగర్, శాంతినగర్, రైతు నగర్, వాంబే కాలనీకి చెందిన సుమారు 500 మంది సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వారికీ మంత్రి వేణు కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్నా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని మంత్రి వేణు పిలుపునిచ్చారు.

జనసేన పార్టీలోకి చేరికలు

విశాలాంధ్ర - కరప : పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి కాకినాడ రూరల్‌లో జనసేన పార్టీలోనికి వేలాదిగా తరలివస్తున్నారని కూటమి అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. గొర్రిపూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు అన్నవరం ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ కటకం వీరేశ్వర రావు, 6వ వార్డ్ నెంబర్ శివకోటి శ్రీనుబాబుతో పాటు 15 మంది వైసిపి కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. రమణయ్యపేట ఎఫ్సిఐ కాలనీకి చెందిన కాలనీకి చెందిన వైసిపి నాయకులు అశ్వద్, దుర్గ, అరుణలతో పాటుగా పది మంది జనసేన పార్టీలోకి చేరారు. వీరందరినీ కూటమి అభ్యర్థి పంతం నానాజీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పకడ్బందీగా హోం, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ

- నేడు పెద్దాపురం మండల ఓపీఓలకే ఓటింగ్ అవకాశం
- 6న సామర్లకోట మండలం, అర్బన్ ప్రాంత ఓపీఓలకు
- నిర్ణీతతేదీల్లో ఓపీఓలు ఓటు హక్కు వినియోగించుకోవాలి
- ఆర్ఓ జేఎస్ రామారావు

విశాలాంధ్ర - పెద్దాపురం : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించామని పెద్దాపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జే సీతారామారాఆవు అన్నారు. స్థానిక లూథరన్ పాంశాలలో నియోజకవర్గానికి చెందిన పీఓ,ఏపీఓలకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను శనివారం సమర్థవంతగా నిర్వహించారు. సుమారు 155 మంది హెూం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా మూడు మొబైల్ టీంల ద్వారా ఆయా ఓటర్లు ఓటు వేసుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలో జి.రాగంపేటలో నిర్వహించిన హెూం ఓటింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్డీ సీతా రామారావు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన పెద్దాపురం అర్బన్ మండల ఓపీఓలకు ఓటు హక్కు వేసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుత పోలింగ్ కేంద్రం వద్ద రద్దీ దృష్ట్యా 5వ తేదీన పెద్దాపురం అర్బన్, మండల ఓపీఓలు, 6వ తేదీన సామర్లకోట అర్బన్, రూరల్ ప్రాంతాల ఓపీఓలు తమ ఓటు హక్కు వినియోగించు కోవాలని ఆర్డీ సీతారామారావు సూచించారు. రాష్ట్రంలో తొలిసారి కేంద్ర ఎన్నికల సంఘం హోం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించిందని, ఆప్రక్రియను సైతం ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించినట్టు ఆయన తెలిపారు.

వైసీపీ మద్దతుగా ప్రవాస భారతీయుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి మద్ధతుగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో విస్తృ తంగా ప్రచారం నిర్వహిం చడానికి ప్రపంచంలోని వివిధ దేశాల్లో సేవలం దిస్తున్న ఎన్‌ఆర్‌ఐలు ఎపి వై నీడ్స్ జగన్ పేరుతో క్షేత్ర స్థాయిలోకి వెళ్లడానికి సిద్ధమయ్యారని యూరప్‌నకు చెందిన గోదావరి ఎన్‌ఐఆర్ కన్వీనర్ కార్తీక్ ఎల్లాప్రగడ వెల్లడించారు. వివిధ దేశాల నుంచి 10 రోజుల పాటు జగన్‌కు మద్ధతుగా ప్రచారం చేసేందుకు వచ్చిన ఎన్‌ఆర్‌ఐలను వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు టీకే విశ్వేశ్వరరెడ్డి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా అరుణా ప్యాలెస్‌లో జరిగిన మీడియా సమావే శంలో కార్తీక్ ఎల్లాప్రగడ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. విద్యారంగంలో ఆయన చేపట్టిన సంస్కరణల కార ణంగా సత్ఫలితాలు వచ్చాయన్నారు. మళ్లీ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి సిఎం కావాలని తాము ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 130 మంది ఎన్‌ఆర్ ఐలు రాష్ట్రంలో నాలుగు బృందాలుగా బస్సు యాత్ర చేపట్టాయన్నారు. గోదావరి బస్సు యాత్రలో భాగంగా తామంతా స్థానికంగా వైసిపి తరపున బరిలో ఉన్న అభ్యర్థులతో పాటు మేధావులు, విద్యావేత్తలు, సామాజిక వేత్తలు, విద్యార్థులతో సమావేశమై మరింత క్షేత్రస్థా యిలో వైసిపిని గెలిపించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. తాము ఏదో మాటల రూపంలో ఏ విషయాన్ని చెప్పడం లేదని డాక్యుమెంట్లు, వీడియోలతో సహా జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తామన్నారు. తాము 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా అఖండ మెజారిటీతో గెలిచేలా కృషి చేస్తామని వివరించారు. అప్పుల విషయంలో చాలా విష ప్రచారం జరుగుతోందని దాన్ని కూడా తప్పని నిరూపిస్తామన్నారు. వారి వెంట ఎన్‌ఆర్‌ఐలు భావిగడ్డ బ్రహ్మానందరెడ్డి, సారధి రెడ్డి వంగా, వినోద్ పేరూరి, కిషోర్ యాదవ్ తనిమికి, కుమారస్వామి, కామేష్ తాతపూడి తదితరులు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో ఆందోళన

- ఓటు వేసేందుకు వచ్చి నిరాశతో వెనుతిరిగిన ఉద్యోగులు

విశాలాంధ్ర - జగ్గంపేట : నియోజవర్గ కేంద్రమైన జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వద్ద ఉద్యోగస్తులు ఆందోళన చేపట్టారు. శనివారం ఉదయం నుండి పోస్టల్ ఓటింగ్ మొదలుపెట్టారు. అయితే నియోజవర్గంలోని గోకవరం మం డల ఉద్యోగస్తులకు ఎన్నికల విధులు మొదటి దశ శిక్షణను రాజమహేంద్రవరంలో ఇచ్చారు. వారు ఓటు వేసేందుకు అక్కడే ఫారం 12 పూర్తి చేసి ఇచ్చారు. మీ నియో జకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అక్కడ సిబ్బంది చెప్పారు. తదుపరి రెండవ దశ ట్రైనింగ్‌ను నియోజకవర్గ కేంద్రం జగ్గంపేటలో ఇచ్చి విధులు నిర్వహించే ప్రాంతాన్ని కూడా నిర్ణయించారు. వారు ఈ నియోజకవర్గానికి చెందిన కావడంతో వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు వచ్చినప్పటికీ వారికి ఇక్కడ ఓటు లేదని సిబ్బంది చెప్పడంతో అవాక్కయ్యారు. జిల్లా మార్పు నేపథ్యంలో గోకవరం మండలం ఉద్యోగులు జిల్లా కేంద్రంలో ఓటు వేయాలని చెప్పడంతో ఉన్నతాధికారులకు తెలియజేశారు. అయితే ఇక్కడ సిబ్బంది జిల్లా కేంద్రంలో ఓటు వేయాలి అంటున్నారని, జిల్లా కేంద్రంలోని అధికారులేమో నియోజవర్గంలో ఓటు వేయాలని అంటున్నారని వారు వాపోయారు. ఓటు వేసేందుకు మధ్యాహ్నం వచ్చినప్పటికీ ఇక్కడ సిబ్బందికి సరైన అవగాహన లేదని, దీంతో మధ్యాహ్నం నుండి ఇక్కడే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. మాకు ఓటు హక్కు ఉన్నా వినియోగించుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇండియా కూటమిని గెలిపించండి

విశాలాంధ్ర - జగ్గంపేట : ఇండియా కూటమిని గెలిపించండి, రాజ్యాంగాన్ని పరిరక్షించండి అని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్, మాజీ ఎంపీ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రిశ్వరరావు పిలుపునిచ్చారు. స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి కేఎల్ రావు కుమారుడు కే విజయ్ రావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బండ్ల శ్రీనివాస్‌లు రాజ్యాంగ పరిరక్షణ వేదిక బృందంగా చేస్తున్న రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం జగ్గంపేట వచ్చారు. స్థానిక టౌన్ హాల్ ఆవరణలో జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మరోతి శివ గణేష్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభ నాద్రిశ్వరరావు మాట్లాడుతూ మోసపూరిత మోడీని ఓడించాలని ఇండియా కూటమి గెలిపించాలని రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నా, ప్రత్యేక హెూదా రావాలన్నా రాజధాని నిర్మాణం జరగాలన్నా, సెక్యులర్ భావజాలం ఫెడరల్ బావజాలం ఇండియా కూటమీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలైన రైతులకు గిట్టుబాటు ధర రుణమాఫీ, మహిళలకు సాధికారత, యువతకు ఉద్యోగాలు, పోలవరం పూర్తి, పరిశ్రమల నిర్మాణం కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే సాధ్యమన్నారు. కాకినాడ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ఎంఎం పల్లంరాజును, జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా శివ గణేష్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీవత్సవాయి సత్యనారాయణ రాజు బాబు, నక్క సత్యనారాయణ, చంద్రమౌళి వెంకటరత్నం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వచ్చేది కూటమి ప్రభుత్వమే

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని జడ్డంగి అన్నవరం గ్రామంలో మండల అధ్యక్షుడు కళారి శ్రీను ఆధ్వర్యంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు ఆదేశాల మేరకు స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ కాకినాడ జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్ పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో కూటమి ప్రభుత్వం విజయకేతనం ఎగుంవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్తుల సమస్యలను కూటమి ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పలివెల వెంకటేష్, మండల కార్యదర్శి యర్రంశెట్టి దుర్గాప్రసాద్, జె.అన్నవరం సర్పంచ్ బాజింకు కళ్యాణి కన్నారావు, మాజీ సర్పంచ్ అలకా రాజు, జనసేన యువ నాయకుడు వరుపుల సాయికిరణ్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటేశ్వర విద్యార్థులకు అత్యుత్తమ గ్రేడ్లు

విశాలాంధ్ర - అమలాపురం : శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలులో అత్యుత్తమ గ్రేడ్లు స్థానిక శ్రీ వేంకటేశ్వరా డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి సెమిస్టర్ ఫలితాలలో జే స్వప్న 9.6 గ్రేడ్‌తో పస్ట్ ర్యాంక్, ఎమ్ పూజిత దేవి 9.25 గ్రేడ్‌తో సెకండ్ ర్యాంక్, సిహెచ్ రేవతి 9.15 గ్రేడ్‌తో థర్డ్ ర్యాంక్‌తో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ కె మనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

అభివృద్ధి, సంక్షేమానికే ప్రజల మద్దతు

విశాలాంధ్ర - సీతానగరం, రాజానగరం : అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు తిరిగి పట్టం కట్టనున్నారు అని వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జక్కంపూడి రాజా అన్నారు. రాజానగరం నియోజకవర్గం లో రాజానగరం మండలంలో పాలచర్ల, కోరుకొండ మండలంలో జంబోపట్నం, రాఘవపురం గ్రామాల్లో శనివారం అశేష జన స్పందనతో జోరుగా ప్రచారం చేశారు. దీనిలో భాగం గా గజ మాలతో పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు మద్దతు వైసీపీ ప్రభుత్వానికే అని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రాజానగరం నియోజక వర్గంలో వైసీపీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర- తాళ్లపూడి: భవిష్యత్తు తరాలకు మేలు జర గా లంటే రాష్ట్రంలో కూటమి ప్రభు త్వాన్ని గెలిపించాలని తాళ్లపూడి మండలంలోని బల్లిపాడు గ్రామం లో కొవ్వూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. గ్రామానికి విచ్చేసిన కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వ రావుకు తెలుగుదేశం నాయకులు మద్దుకూరి శంకరం, ఉప్పు లూరి రమేష్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. సైకో జగన్‌ను ఇంటికి సాగ నంపాలని చంద్రబాబు నాయుడు , బిజెపి, జనసేన పార్టీలతో జతకట్టారని ముప్పిడి పేర్కొన్నారు. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పురందరే శ్వరికి కమలం గుర్తు, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తు పైఓటు వేయా లని కోరారు. కాకర్ల శ్రీనివాస్, శంకరం, రమేష్, వల్లభనేని శేషగిరి రావు, వల్లిపల్లి సతీష్, రాంబాబు, జగదీష్, మణికంఠ , పాపరత్నం పాల్గొన్నారు.

తలారి రోడ్ షో

విశాలాంధ్ర-తాళ్లపూడి : జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ పేదలకు అందాలంటే మరొకసారి వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు కోరారు. తాళ్లపూడి మండలంలోని ప్రక్కిలంక పైడిమెట్ట గ్రామాల్లో ఆయన రోడ్ షో నిర్వహించారు. తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామానికి విచ్చేసిన తలారి కి స్థానిక వైసీపీ నాయకులు ఎస్సీసెల్ నాయకులు యాళ్ల బాబూరావు, ప్రక్కిలంక సర్పంచ్ యాళ్ల స్వప్న, వైకాపా నాయకులు ఘన స్వాగతం పలి కారు. ప్రక్కిలంక గ్రామం నుండి పైడిమెట్ట గ్రామం వరకు యువకులు ఆనందోత్సవాలు మధ్య మోటార్ సైకిల్ ర్యాలీతో తలారి రోడ్ షో చేపట్టారు. పైడి మెట్టలో గ్రామ ఉపసర్పంచ్ విత్తం నాని ఆధ్వర్యంలో కొల్లి దుర్గారావు తలారికి స్వాగతం పలికి ప్రచారంలో పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో బీఎస్పీ అభ్యర్థి

విశాలాంధ్ర – పెరవలి : మండలంలోని కానూరు గ్రామం లో బీఎస్పీ నిడదవోలు అభ్యర్థి గుమ్మాపు చిత్రసేన్ ఆధ్వర్యంలో శనివారం ఇం టింటి ప్రచారం నిర్వహించారు. ఈసం దర్భంగా చిత్రసేను మాట్లాడు తూ వైస్సార్సీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తూ ఓటర్లను మోసం చేస్తున్నాయని, ఓట్లు కోసం కల్లబొల్లి మాటలు చెబుతున్నారని అన్నారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో సుధాకర్ , వెంకటేశ్వ ర రావు, మహాలక్ష్మి, వెంకటరత్నం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిడిపిలో టీడీపీ అభ్యర్థి ముప్పడి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర – కొవ్వూరు : కొవ్వూరు టీడీపీ నియోజక వర్గ అభ్యర్థి ముప్పిడివెంకటేశ్వ రావుకు మండలంలోని చిడిపి గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ముప్పిడి చిడిపిలో పర్యటించారు. గ్రామసర్పంచ్, జిల్లా సర్పంచుల ఛాంబర్ అధ్య క్షులు పాలడుగుల లక్ష్మణరావు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘనం గా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీర్రాజు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల కళ్లలో ఆనందమే జగన్ లక్ష్యం

వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్

విశాలాంధ్ర – జగ్గంపేట, కిర్లంపూడి : రాష్ట్రం ఎన్నో ఇబ్బందుల్లో ఉన్న పేదల కళ్ళల్లో ఆనంద భాష్పాలు చూడటమే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమల శెట్టి సునీల్ అన్నారు. కిర్లంపూడి మండలం వీరవరంలో వైసిపి జగ్గంపేట అసెంబ్లీ అభ్యర్థి తోట నరసింహం స్వగృహంలో నిర్వహిం చిన సగరుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొ ని మాట్లాడారు. ఎన్నికలకు కేవలం 8 రోజుల సమ యం మాత్రమే ఉందని, ఈ 8 రోజులు చాలా కీలకమన్నారు. గడిచిన ఐదేళ్లలో సీఎం జగన్ అందించిన సంక్షేమాన్ని గుర్తించి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నరసింహంను, ఎంపిగా పోటీ చేస్తున్న నన్ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని కోరారు. అనంతరం నరసింహం మాట్లాడుతూ సగరులు అంటే భగీరథుల వంశానికి చెందిన వార న్నారు. భగీరథుడు అంటే దీవి నుండి భూమికి నీటిని తీసుకువచ్చిన వ్యక్తి అన్నారు. అలా నీటిని అందించిన వ్యక్తులను భగీరథునిగా పిలుస్తార న్నారు. ఆ పేరు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వచ్చిందన్నారు. మెట్ట ప్రాంతానికి పుష్కరను తీసుకువచ్చిన వ్యక్తి వైఎస్సార్ అన్నారు. అలాగే పొలవరం కాలువలను త్రవ్విన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వైఎస్సార్ బ్రతికి ఉంటే ప్రోజెక్ట్ పూర్తయ్యేదన్నారు. సీఎం జగన్‌ను మరోసారి గెలిపించేందుకు మీరు చేస్తున్న కృషి అభి నందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నక్కా వెంకన్న, సగర సంఘం నాయకులు తులసీ మోహన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు తోట రాంజీ, పార్టీ జగ్గంపేట మండల అధ్య క్షులు రావుల గణేష్ రాజా, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఏపార్టీకి మద్దతివ్వని అనుబంధ సంఘాలు

విశాలాంధ్ర - కాజులూరు : శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అనుబంధ సంఘాలు ఏ పార్టీకి మద్దతు ఇవ్వడంలేదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు అన్నారు. రామచం ద్రపురం నియోజవర్గం ద్రాక్షారామం కామ్రేడ్ గుర్రాల పరంజ్యోతి స్మారక గ్రంథాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో తమ పార్టీ గత 30 సంవత్స రాలుగా పీడిత ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేసిందని, నేడు జరుగుతున్న ఈ ఎన్ని కల ద్వారా తలకాయలు మారతాయి తప్ప తలరాతలు మారవని అన్నారు. ఈ ఎన్నికల్లో ఎవరు గెలిచినా కేంద్రంలో మోడీతో రాజీ పడుతూ, మోడీ మతతత్వ కార్పోరేట్ విధా నాలను బలపరుస్తారని. అందుకనే ఈ ఎన్నికల్లో ఎవరు గెలిచినా చివరికి సామాన్య ప్రజలే ఓడేది అన్నారు. వాస్తవానికి అన్ని పార్టీలది ఒకే ఎజెండా, అది దోపిడీ ఎజెండా. ప్రజల నెత్తిన బారాలు మోపుతూ. నేడు అనేక పార్టీలు ప్రజలను వాగ్దానాల వరదలతో ముంచేస్తు న్నారన్నారు నిరుద్యోగం, పేదరికం, వలసలు, ఆకలి కేకలు, ఆకలి చావులు, రైతంగ ఆత్మ హత్యలు, మైనారిటీలు మీద దాడులు, షెడ్యూల్ కులాల మీద అత్యాచారాలను ఏ పార్టీ కూడా అరికట్ట లేకపోయిందని అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గాన్ని బోసు, కాపు సామాజిక వర్గాన్ని తోట పంచుకుని. ఇద్దరు కలిసి రెండు సామాజిక వర్గాలను మోసం చేశారన్నారు. బోసు, తోట రెండుసార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నిక కావడానికి ఆయా సామాజిక వర్గాల మద్దతు కారణం అన్నారు. తరువాత ఈ సామాజిక వర్గాలను ఇద్దరూ మోసం చేశారన్నారు. నేడు వీరిద్దరూ ఒకే పార్టీలో ఉంటూ ప్రజలకు నీతిని నేర్పాల్సింది పోయి, సంకర జాతి నీతిని నేర్పుతున్నారన్నారు. ఇటువంటి దగా కోరు స్వలాభం కోసం, మాటిమాటికి పార్టీలు మారుస్తూ ప్రజల సొమ్మును దోచేస్తున్న ఈ రాజకీయ చోర్లకు ప్రజలే బుద్ధి చెప్పాలి అన్నారు. నేడు సిపిఐ, సిపిఎం పార్టీలు బూర్జువా పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీతో మిలాఖత్ అయ్యారు. రాజకీయాలు ప్రజల్ని మౌలిక మార్పుల వైపు ఆలోచించకుండా అడ్డుకుంటాయి. అందుకనే నేడు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఏ రాజకీయ పార్టీకి కూడా మద్దతు ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమ శంకర్, పిడిఎస్‌యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు బి సిద్ధూ, కార్మిక సంఘం నాయకులు, చింతా రాజారెడ్డి, లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రం లోని అంకంపాలెం గ్రామంలో మండల దళిత నాయకులు, కరుటూరి నరసింహరావు, గ్రామ పెద్దలు కుడప కృష్ణ మూర్తి ఎస్సీపేటలో ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నెగ్గిన తరువాత అమలు చేయబోయే పథకాలు వివరించారు. బండారు సత్యానంద రావు గంటి హరీష్ మాధురిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్ర మంలో నరసింహరావు, వాడపల్లి మాజీ దేవస్థానం చైర్మన్, రవి చంద్ర, మండల ఎస్సిసెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు తీరుస్తా : పొన్నాడ

విశాలాంధ్ర – కాట్రేనికోన : సముద్ర తీర గ్రామాల్లో మత్స్య కారులు ఎదుర్కొంటు న్న సమస్యలను పరిష్క రించి వారి అభివృద్ధికి పాటుపడతానని ముమ్మిడివరం వైసీపీ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ హామీ ఇచ్చారు. మండలంలోని పల్లం, నీళ్ల రేవు, చిర్ర యానం మత్స్య కార గ్రామాల్లో శనివారం ఆయన ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార మహి ళలు సతీష్‌కు ఘన స్వాగతం పలికారు. తీర గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించామని, మిగిలి ఉన్న రహదారులు కూడా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సతీష్ హామీ ఇచ్చారు. మీ వాడిలా నన్ను ఆదరించి గతంలో మాదిరిగానే గెలిపిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పితాని బాలకృష్ణ, ఎంపీపీ పాలెపు ధర్మారావు, పల్లం సర్పంచ్ మల్లాడి వీర బాబ్జి, కోలమీరయ్య, లక్ష్మీవాడ సర్పంచ్ చొల్లంగి వెంకటేశ్వరరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం

విస్తృత స్థాయి సమావేశంలో జ్యోతుల నెహ్రూ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్



విశాలాంధ్ర – గండేపల్లి : జెడ్ రాగంపేట శివారు పరిణయ ఫంక్షన్ హాల్‌లో జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జగ్గం పేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ, కాకినాడ పార్లమెంటు కూటమి అభ్యర్థి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, జగ్గంపేట నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ హాజరై మే 13న జరగబోయే ఎన్నికలకు మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త డమ్మీ ఈవీఎం ద్వారా టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్యోతుల నెహ్రూకు రెండో నెంబర్‌లో ఉన్న సైకిల్ గుర్తుకు కాకినాడ పార్లమెంటు జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగేళ్ల ఉదయ శ్రీని వాస్‌కు 9వ నెంబర్‌లో ఉన్న గాజు గ్లాస్ గుర్తు పైన ఓట్లు వేసేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, కిర్లంపూడి ఎంపీపీ రవి, జడ్పిటిసి గాంధీ, జయశ్రీ, దాసరి తమ్మన్న దొర, రాజా, చిట్టి బాబు, టీడీపీ, జనసేన, బిజెపి అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మశాలీల అభివృద్ధికి మరింత కృషి

విశాలాంధ్ర - అనపర్తి : గత అసెంబ్లీ ఎన్నికల్లో పద్మశాలీలు వైసిపి విజయానికి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక పద్మశాలీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధికి చేసిన కృషి, సేవలను వివరించారు. భవిష్యత్తులో కూడా పద్మశాలీల సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు పంపన రామకృష్ణ మాట్లాడుతూ పద్మశాలీలంతా ఐక్యతగా ఉండి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి సత్తి ఆదిలక్ష్మి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ రంగంపేట మండల ఇంచార్జ్ నల్లమిల్లి మురళీ మోహన్ బాలకృష్ణా రెడ్డి, సర్పంచ్ కుమారి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో ఇను గంటివారిపేట గ్రామంలోని సాయి బాబా గుడి వద్ద చలి వేంద్రం ప్రారంభించి సీతానగరం, రాజమహేంద్రవరం ప్రధాన రహదారిపై ప్రయాణిస్తున్న బాటసారులకు మజ్జిగతో దాహార్తిని తిరుస్తున్నారు. ఈ చలివేంద్ర ప్రతి రోజూ గ్రామాల్లోని దాతల సహాయ సహకారాలతో నిర్విరామంగా కొనసాగుతుంది. దీనిపై బాటసారులు మాట్లా డుతూ ప్రతీ సంవత్సరం తప్పనిసరిగా ఈ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసి బాటసారులు దాహార్తి తీర్చడం ఈ గ్రామం ఒక ప్రత్యేకతని కొనియాడారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రతలో సైతం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం వారి మంచితనం అని అన్నారు.

'హస్తం'తోనే అభివృద్ధి సాధ్యం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట శ్రీనివాస్

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం : పేద ప్రజల పాలిట కల్పవృక్షమైన హస్తం పార్టీతోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని రాజానగరం నియోజకవర్గ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ముండ్రు వెంకట శ్రీనివాస్(పెద్ద బాబు) అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చక్రద్వారబంధం, శ్రీకృష్ణపట్నం, భూపాలపట్నం,పుణ్యక్షేత్రం, నామవరం, కొండగుంటూరు గ్రామాల్లో శనివారం ప్రచారం చేపట్టారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజానగరం నియోజకవర్గం లో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు యర్రంశెట్టి కుమారి, తాతిపూడి శ్యామల,తాతిపూడి సుస్మిత, వినకోటి బేబీ,పావని, సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పెరవలి : మండలంలో గల తీపర్రు గ్రామంలో శనివారం జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల కూటమి నిడదవోలు నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి కందుల దుర్గేష్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషా రావు నియోజకవర్గం జనసేన తెలుగుదేశం పార్టీల సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమం లో రాజమండ్రి పార్లమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థిని దగ్గుబాటి పురందే శ్వరికి కమలం గుర్తుపై, నిడద వోలు అసెంబ్లీ నియో జకవర్గానికి గాజు గ్లాస్ గుర్తులపై రెండు ఓట్లు వేసి అఖం డ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల టిడిపి అధ్యక్షులు అతికాల శ్రీను, మం డల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవి, మాజీ డీసీ ఎంస్ చైర్మన్ భూపతిరాజు రవివర్మ, నియోజవర్గ ఐటీడీపీ అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు, గ్రామపార్టీల టిడిపి అధ్యక్షులు కంటిపూడి సూర్య నారాయణ, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు ప్రతిపాటి ప్రసాద్ కుమార్, వీరభద్ర కుమార్, బిజెపి జిల్లా నాయకులు సింహాద్రి సత్యనారాయణ, కరటూరి సుబ్బారావు, సీతారాం, బోగవల్లి బాబు, వెంకటనారాయణ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రామాంజనేయులు క్లస్టర్ ఇంచార్జి వెంకటేశ్వరరావు, వీర్రాజు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన నయనాల కృష్ణారావు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు, బామ్ సెఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు నయనాల కృష్ణారావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు యువ నాయకుడు రేలంగి శేఖర్ కూడా వైసీపీలో చేరారు. మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,ఎంపీ మార్గాని భరత్ రామ్, మహిళా కమిషన్ మాజీ అధ్యక్షురాలు వాసిరెడ్డి పద్మ ప్రోత్సాహంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరినట్లు నయనాల కృష్ణారావు చెప్పారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం జగన్ ప్రభుత్వం బాగా పనిచేస్తోందని కితాబిచ్చారు. 25 సంవత్సరాలపాటు సామాజిక ఉద్యమంలో పనిచేసి పూలే, అంబేద్కర్ సిద్ధాంతాలను దేశ వ్యాప్తంగా ప్రచారం చేసినట్లు తెలిపారు. బామ్ సెఫ్,మూల్ నివాసీ జాతీయ అధ్యక్ష పదవికి కూడా రాజీనామా చేసినట్లు చెప్పారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణు,ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాజమండ్రి సిటీ అభ్యర్థి మార్గాని భరత్, రాజానగరం జక్కంపూడి రాజా విజయానికి కృషి చేస్తామని చెప్పారు.అలాగే రాజోలు పిఠాపురం వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేస్తానని నయనాల చెప్పారు. తాను 1983 నుంచి 1999 వరకు టీడీపీలో వివిధ పదవులు నిర్వహించానని ఆ పార్టీలో సామాజిక న్యాయం జరగడంలేదని బయటకు వచ్చి పూలే సామాజిక చైతన్య వేదిక స్థాపించామని చెప్పారు.యువ నాయకుడు రేలంగి శేఖర్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 40 ఎమ్మెల్యే,11ఎంపీ సీట్లు ఇచ్చిందని బీసీలకు జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున ఆ పార్టీలో చేరానని తెలిపారు.ఈ ఎన్నికల్లో రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్, రూరల్ అభ్యర్థి చెల్లుబోయిన వేణు, రాజానగరంలో జక్కంపూడి రాజా, గోపాలపురంలో తానేటి వనిత, కొవ్వూరులో తలారి వెంకట్రావు విజయానికి కృషి చేస్తామని చెప్పారు.విలేకరుల సమావేశంలో జామి రాజ కుమార్,రహీమ్,అలీషా, దంగేటి శివాజీ,మేఘేంద్ర,డి.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-దేవరపల్లి: ఎన్ డి ఏ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషిచేసి నారా చంద్ర బాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని దేవరపల్లి మండల తెలుగుదేశం- పార్టీ సీనియర్ నాయకులు సుంకర దుర్గారావు గన్నమని హరి కృష్ణ ఆండ్రు అనిల్ పిలుపునిచ్చారు. దేవరపల్లి లో శనివారం మోడల్ ఈవీఎంతో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దుర్గారావు హరికృష్ణ మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజుకు మూడో నెంబర్ పై నొక్కి ఓటు వేయాలని అన్నారు. రాజమహేంద్రవరం లోక్‌సభ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరికి నాలుగో నెంబర్‌పై నొక్కి ఓటు వేయాలని కోరారు. గౌరీపట్నం గ్రామాలలో దేశం నాయకులు నేతలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుంకర దుర్గారావు, గన్నమని హరికృష్ణ, యాగంటి వెంకటేశ్వరరావు, కాట్రు భీమరాజు, కొండపల్లి దొరయ్య, యాగంటి సాయిబాబు, ముళ్ళపూడి సత్యనారాయణ, ఉప్పులూరి రామారావు, కరుటూరు బాలాజీ, గద్దె సుబ్రహ్మణ్యం ,యాగంటి శ్రీనివాస్ ,చింతపల్లి నాగమణి, ఎం రాజేశ్వరి, జనసేన నేతలు సత్తిబాబు, గంగరాజు, బాలు , శ్రీనివాస్ బిజెపి జనసేన నేతలు పాల్గొన్నారు .

ఎన్డీఏ అభ్యర్థుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - అనపర్తి : ఎన్డీఏ కూటమి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్ర వరం పార్లమెంటు అభ్యర్థి దగ్గుపాటి పురందేశ్వరి ని కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలంటూ మండ లంలోని కుతుకులూరులో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమార్తె డాక్టర్ నల్లమిల్లి సనాతని, పొలమూరులో ఆయన సతీమణి నల్లమిల్లి మహాలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఆదిత్యలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య విద్య ప్రాంగణం లో వివిధ కళాశాలలలో ఇంజనీరింగ్(2020-2024), ఎం టెక్, ఎంబిఏ, ఎంసిఏ, (2022-2024) విద్యనభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సుకు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్, క్యాంపస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. డా ఎంఎస్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ ఆదిత్య ఇంటర్నేషనల్ ప్రమాణాలతో క్వాలిటీ విద్యను అందిస్తూ దేశ విదేశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మన్నలను పొందుతున్నారు. స్టడీలో సందేహాలను నివృత్తి చేయు టకు ప్రత్యేక ఉపాధ్యాయ సిబ్బంది పర్యవేక్షణ స్టడీ అవర్స్ నిర్వ హణతో వారికి పరిపూర్ణమైన నాణ్యమైన విద్యను అందిస్తూ ఆదిత్య ఎప్పటి కప్పుడు తన ప్రత్యేకతను చాటుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో క్యాంపస్‌లోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా ఆదిరెడ్డి రమేష్, డా డోలా. సంజయ్ ఎస్, ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ కో ఆర్డినేటర్ మహమ్మద్ షమీమ్ జాఫర్ బంగ్లాదేశ్, నేపాల్, ఐవరీ కోస్ట్, జింబాబ్వే దేశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లెల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహిస్తుంది. మండలంలోని మర్రివీడు, తూర్పు లక్ష్మీపురం జె అన్నవరం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరుకొండ సత్యనారాయణ కార్యకర్తలు మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశ పరిరక్షణ, సమగ్రత సాధ్యమవుతుందని అన్నారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి ఎంఎం పల్లంరాజు, ప్రత్తిపాడు అసెంబ్లీకి నన్ను హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మొయ్యేటి సూర్య ప్రకాశరావు, కొప్పన కోటేశ్వర రావు, శ్రీనివాస్, నారాయణ, జార్జి రాజు, మహిళా కార్యకర్తలు ఉన్నారు.

కులాల చిచ్చు రేపడమే వైసీపీ లక్ష్యం

విశాలాంధ్ర - కాజులూరు : కులాల మధ్య కుంపటి పెట్టడమే వైసీపీ లక్ష్యమని రామచంద్రపురం నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండల పరిధిలోని నామవానిపాలెం, పల్లిపాలెం గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాథుర్, వాసంశెట్టి సుభాష్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా సుభాష్ మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం కులాల మధ్య చిచ్చుపెట్టడమే లక్ష్యంగా పనిచేసిందన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి అమాయకులను ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. జీఎంసీ బాలయోగి తనయుడు గంటి హరీష్ మాట్లాడుతూ వైసీపీ పాలన ఎంత అభివృద్ధి చేసిందో మీరు చూపించిన రోడ్లే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో నామవాని పాలెం సర్పంచ్ భూపతి రాజు, వెంకట సూర్యనారాయణ రాజు, కోలంక సర్పంచ్ మౌనిక, నాగరాజు, బీజేపీ మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, రాయుడు భాస్కరావు, వీరబాబు, టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి : కలెక్టర్ సుమిత్‌కుమార్

విశాలాంధ్ర - భీమవరం : భీమవరం కలెక్టరేట్‌లోని వశిష్ట కాన్ఫరెన్స్‌హాల్‌లో నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సాధారణ అబ్జర్వర్లు ఎం.దీపా, ఎల్ నిర్మల్ రాజ్ పరిశీలనలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేశామన్నారు.ఎన్నికల కమీషన్ ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ర్యాండమైజేషన్ కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్‌ను అభివృద్ధి చేశామని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఈఎంఎస్2.0 సాఫ్ట్‌వేర్‌లో ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. . ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్, డిటి ఎం.సన్యాసిరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు కె.కరుణాకర్, ఏ.పద్మనాభం, సి.జ్వాలా శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి మరపట్ల శ్యాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె.శ్రీనివాస్, కె బి ఆర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

18 వేలమందికి పైగా పోస్టల్ బ్యాలెట్ వినియోగం

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : జిల్లాలో 18 వేల మం దికి పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును విని యోగించు కుంటున్నారని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. నూజివీడులోని ట్రిబుల్ ఐటి లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను శనివారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 12 వేల మందికి పైగా ఎన్నికల విధు లకు హాజరయ్యే ఉద్యోగులు, 2 వేల మంది పోలీసు సిబ్బంది, ఈ జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగిన సిబ్బంది 3వేల మందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తు న్నామని, వీరికి ఈనెల 4,5 తేదీలలో నియోజకవర్గాల ప్రధాన కేంద్రాలలోగల మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఫెసిలి టేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకుంటారన్నారు. జిల్లాలో వోటింగ్ శాతాన్ని పెంచేందుకు 'హోమ్ వోటింగ్' ద్వారా 926 మంది కదలలేని స్థితిలో ఉన్న వృద్దులు, వయోవృద్ధుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి ఓటు హక్కు కల్పిస్తున్నామన్నారు. కలెక్టర్ వెంట నూజివీడు ఆర్డీఓ వై. భవాని శంకరి, రెవెన్యూ, పోలీసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-చింతలపూడి: ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సీపీఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం దొంతా కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ దేశంలో లౌకికవాదం రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యక్షంగా టిడిపి జనసేన బిజెపితో పొత్తు పెట్టుకోగా పరోక్షంగా వైసిపి కూడా బిజెపితోనే అంటకాగుతోందన్నారు. ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. సీపీఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య మాట్లాడుతూ ఇండియాకూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఈనెల 6వ తేదీ పాత చింతలపూడిలో ఏడవ తేదీ ఎర్రగుంటపల్లి, ఎనిమిదో తేదీ గనిజర్ల 9 10 తేదీలలో, శివపురం ఎండపల్లి రాఘవపురం 11వ తేదీ చింతలపూడి పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో సీపీఐ సభ్యులు సానుభూతిపరులు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. తొలుత శుక్రవారం మృతి చెందిన సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు ఆల్ ఇండియా కిసాన్ సభ కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ మృతికి సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి పుల్లూరి సోమశేఖర్ , తుర్లపాటి బాబు మండల కమిటీ సభ్యులు, జంగా రామచంద్రారెడ్డి బోడ వజ్రం, జానీ, కౌన్సిల్ సభ్యులు ఎం నాగేశ్వరావు ఎస్కే మస్తాన్ పాల్గొన్నారు.

మండుటెండలో పింఛన్‌దారుల ఇక్కట్లు

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రతినెల ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య వికలాంగుల వితంతులకు ఇచ్చే పెన్షన్ ఒకటవ తేదీకి ఇచ్చే ఏప్రిల్ నెలపించిన్ మే 4వ తేది వచ్చినా కూడా లబ్దిదారులకి అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. వలంటరీలు ఇళ్లవద్దకే ఇచ్చే పద్ధతిని ఎన్నికలు రీత్యా రద్దు చేశారు. దీంతో బ్యాంకుల ద్వారా తీసుకునే పద్ధతికి బాధితులు మండుటెండలో బ్యాంకుల చుట్టూ తిరుగుతు పడే ఇబ్బందులు రీత్యా సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ స్పందిస్తూ శనివారం మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షం, పాలకవర్గం పెన్షనర్ జీవితాలతో ఆట్లాడుకుంటున్నారని, దున్నపోతు దున్నపోతు దెబ్బలాడుకుని లేగ దూడ కాలు ఇరుగుట్టారనే చందాన గతంలో ఇంటింటా పెన్షన్ అందేవని ప్రతిపక్షం పాలకవర్గం కుమ్ములాటలో పెన్షన్లు మంజూరు సవ్యంగా జరగడం లేదని అన్నారు. ఎన్నికల రీత్యా వలంటీరీలను పెన్షన్ ఇచ్చే పద్ధతి నుండి మినహాయింపు బ్యాంకుల ద్వారా తీసుకునే పద్ధతి పెన్షన్ దారులు మండుటెండలో బ్యాంకుల వద్ద పడి కాపులు కాసుకుని ఉండవలసి వస్తుందని ఎప్పుడో తెరిచిన బ్యాంక్ ఎకౌంట్లు వాడకపోవడంతో ఆ ఎకౌంట్లు క్లోజ్ అవునట్టుగా తిరిగి పునర్గతించడానికి రెండు మూడు వందలు అదనంగా చెల్లించవలసి వస్తుందని అన్నారు. దాని ద్వారా పెన్షన్ దారు అదనంగా ఈ సొమ్ముని కోల్పోతున్నారని ఇకనుంచయినా ముందు మేల్కొని పెన్షన్ దారులకి సులభ పద్ధతిలో పింఛన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సాకా రామకృష్ణ అన్నారు.

కూటమిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేట గ్రామంలో జనసేన, టీడీపీ, బీజేపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని భాగంగా దివంగత మంత్రి ఆదికేశవులు మనవరాలు చైతన్య ఆదికేశవులు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు ప్రతి గృహాన్ని సందర్శిస్తూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు, ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వీరితో పాటు ప్రముఖ సినీ, సీరియల్, జబర్దస్త్ ఆర్టిస్టులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొగిలి అప్పారావు, మన్యం సుబ్రహ్మణ్యం, శీరం సత్తిబాబు, మొగిలి సత్యనారాయణ, సారిపల్లి నాగేశ్వరావు, మెయ్యిళ్ల నాగబాబు, తదితర నాయకులు, జనసేన, టీడీపీ, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్ కోసం కూటమిని గెలిపించండి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : అంధకారంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వైసీపీ దోపిడీ ప్రభుత్వం పోయి ప్రజా సంక్షేమ పాలన కోసం రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముమ్మిడివరం నగర పంచాయతీ 20 వార్డు మట్టాడిపాలెం గేదెల్లంక, కొమానపల్లి, అన్నంపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు బుచ్చిబాబుకి అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కురసాల

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ఎన్నికల సమయంతో తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్న కాకినాడ రూరల్ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కురసాల కన్నబాబు శనివారం కాకినాడ రూరల్ మండలం స్థానిక గంగనపల్లి గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఏకైక ప్రభుత్వం మా వైసీపీ ప్రభుత్వామని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో తన్ను గెలిపించాలని ప్రజలను కన్నబాబు కోరారు.

జగన్‌తోనే శెట్టిబలిజలు

విశాలాంధ్ర - అమలాపురం : రామచంద్రపురం టీడీపీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ మతి భ్రమించిన వానిలా ప్రేలాపనలు చేస్తున్నాడని ఎమ్మెల్సీ కుడు పూడి సూర్య నారాయణ రావు ఆరోపించారు. స్థానిక వాసర్ల గార్డెన్స్ లో శనివారం విలేఖరుల సమావేశంలో సూర్యనారాయణరావు మాట్లాడుతూ 1991 నుండి పోరాటాల ఫలితంగా సీఎం జగన్ కృషి వల్ల శెట్టిబలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ సంసాని చంద్రశేఖర్, కోనసీమ బీసీ సెల్ అధ్యక్షులు నాగేంద్ర, లీగల్ సెల్ నాయకులు త్రినాధరావు, రాంబాబు, రూపేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విస్తృత తనిఖీలు నిర్వహించాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జిల్లాలో ఉన్న చెక్ పోస్ట్‌ల వద్ద ఎస్ఎస్టీ (స్టాటిక్ సర్వైలెన్స్) బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి నివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దాపురం నియోజక వర్గానికి సంబంధించి సామర్లకోట రోడ్ పై ఉన్న చెక్ పోస్ట్ వద్ద ఎస్ఎస్టీ బృం దం నిర్వహిస్తున్న తనిఖీ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆకస్మికంగా పరిశీలించారు. ఇప్పటివరకు నిర్వహించిన తనిఖీల వివరాలు, నమోదు చేసిన కేసులను రిజిస్టర్ తనిఖీ చేసి, కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నగదు, మద్యం ఇతర ప్రలోభ వస్తువులు తరలించకుండా చెక్ పోస్ట్ వద్ద ఎస్ఎస్టీ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వ హించి, కేసు నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగి

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం

విశాలాంధ్ర - ఏలూరు : ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పిస్తామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు.జిల్లాలో ఎన్నికల విధులకు హాజ రయ్యే ఉద్యోగులు, సిబ్బంది, పోలీసులు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర సేవల విభాగం సిబ్బంది వారు పనిచేసే మండలానికి సంబంధించి ఆయా నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో మాత్రమే తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈనెల 5 తేదీలు కూడా వారు పనిచేసే నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వినియోగించుకోవచ్చన్నారు. 63-ఉంగుటూరు నియోజకవర్గంలో ఉంగు టూరు మండలం నారాయణపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లోను, 64- దెందులూరు నియోజకవర్గంలో పెదపాడు మండలం వట్లూరు లోని సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో, 65- ఏలూరు నియోజకవర్గంలో ఏలూరు కొత్తదిబ్బ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 67-పోలవరం నియోజక వర్గంలో కోటరామచంద్రాపురం లో ఐటిడిఏ కార్యాలయంలో, 68-చింతల పూడి నియోజకవర్గంలో చింతలపూడి లోని గురుభట్లగూడెం రోడ్డులోని జిల్లాపరిషత్ బాలికల హై స్కూల్ లో ను, నూజివీడు నియోజకవర్గంలో నూజివీడు లోని ట్రిబుల్ ఐటి లోని ఏబి-1 బ్లాక్ లోను, 73- కైకలూరు నియోజకవర్గంలో కైకలూరులో పాత తహసీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్ని కల విధులకు హాజరయ్యే సిబ్బంది, మరియు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న అత్యవసర సేవల విభాగం సిబ్బంది వారు పనిచేసే నియోజక వర్గంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చెప్పారు. ఏ ఒక్కరు ఎటువంటి కంగారు పడనవసరం లేదని స్పష్టం చేశారు.

వైకాపాలో భారీగా చేరికలు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్ళపూడి మండలంలో వైకాపా లో చేరికలు భారీగా జరుగుతున్నాయి. ప్రచారం తో పాటు ప్రతి గ్రామం లోను పార్టీ లో చేరికలు జోరుగా సాగు తున్నాయి. శుక్రవారం వరుసగా పెద్దేవం, తాళ్ళపూడి, ప్రక్కిలంక గ్రామాల్లో కొవ్వూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు సమక్షంలో చేర్పులు చేపట్టారు. పెద్దేవంలో జిల్లా వైకాపా ప్రచార కార్యదర్శి తోట రామ కృష్ణ అధ్వర్యంలో మాజీ సర్పంచ్ కొయ్య లక్ష్మీ కాంతంతో పాటు కొంతమంది టీడీపీ అభిమానులు వైకాపా లో చేరారు. ప్రక్కిలంక గ్రామంలో వైకాపా నాయకులు యాళ్ల బాబూరావు, సర్పంచ్ స్వప్న అ్వర్యంలో 15 మంది ఎస్టీ కుటుంబాల వారు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ సంఘ కన్వీనర్ సింగం కృష్ణ, స్థానిక ఎస్టీ నాయకులు సీతారామయ్య నేతృత్వంలో చిన వెంకటేష్, గోపి, ఎలుగుడి వెంకటేసులు తదితరులు స్వచ్ఛంధంగా వైకాపా లోకి చేరారు. కాగా తాళ్ళపూడిలో వైకాపా ప్రచార కార్యదర్శి నామన ప్రకాశం సూచనలు సహకారంతో వైకాపా నాయకులు వనిమిరెడ్డి శ్రీను అద్వర్యం లో 15 మంది ఓసి, బీసీలకు చెందిన పొన్నాడ తిరుపతి, రెడ్డి రాజు, మైగాపుల రామకృష్ణ, మణి, సుబ్రహ్మణ్యం తదితర యువకులు పార్టీలోకి చేరారు. వీరికి కొవ్వూరు నియోజక వర్గ పరిశీలకులు రాజీవ్ కృష్ణ, కొవ్వూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌లు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైకాపా నాయకులు నక్కా చిట్టిబాబు మైగాపుల ఆంజనేయులు, బంద్రెడ్డి వెంకటేశ్వరవు, నామన బుజ్జి, యుగంధర్, పోసిబాబు తదితరులు పాల్గొన్నారు. తాళ్ళపూడిలో వనిమిరెడ్డి గృహానికి విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తలారి, గూడూరి, నాయకులురాజీవ్ కృష్ణలకు వనిమిరెడ్డి శ్రీను కుటుంబ మహిళలు హారతులు ఇచ్చారు.

టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-పెదవేగి : దెందులూరు నియోజకవర్గంలో మా వైసీపీ నాయకుల తీరు మాకే అభ్యంతరకరంగా ఉందని, ప్రజాస్వామ్యం పునరుద్ధరించబడాలి అంటే చింతమనేని విజయం సాధించాలని వైసీపీ నాయకులు కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఏలూరు రూరల్ మండలం పాలగూడెం పంచాయతీ మల్కాపురానికి చెందిన పలువురు వార్డు సభ్యులు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. చింతమనేని ప్రభాకర్ వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఏనాడైనా దెందులూరు అభివృద్ధి కోసం, ప్రజల మంచి కోసం నిస్వార్థంగా పని చేసి ఉంటే నేడు గెలుపు కోసం నీచ రాజకీయాలు చేయాల్సిన దుస్థితి వైసీపీకి వచ్చి ఉండేది కాదని పలువురు వైసిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండలం అధ్యక్షులు నంబూరు నాగరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ నేతల రవి, సెక్రటరీ శేఖర్ సహా పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతికి పాటుపడేది తెలుగుదేశం పార్టీనే

విశాలాంధ్ర- తణుకు : బీసీల అభ్యున్నతికి మొదటి నుంచి పాటుపడుతున్న పార్టీ తెలుగుదేశం అని తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. రాష్ట్ర చరిత్రలో బీసీలను రాజకీయాల్లోకి తీసుకుని వచ్చి పదవులు ఇచ్చి ప్రోత్సహించిన పార్టీ టిడిపి అని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ అన్న మాదిరిగా నిలిచిపోయిందని ఆయన అన్నారు. కేసిన శంకర్రావు నాయకత్వం లోని బీసీ సంక్షేమ సంఘం నాయకులు తణుకులోని కూటమి ఉమ్మడి ఎన్నికల కార్యాలయంలో ఆరిమిల్లి రాధాకృష్ణ ను కలిశారు. వచ్చే ఎన్నికల్లో పూర్తిస్థాయిలో టిడిపికి మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఇప్పటికే బీసీ సంక్షేమ సంఘం నాయకులు నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారని వివరించారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆరిమిల్లి రాధాకృష్ణ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వైసిపి కాలంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. 632 మందిని బీసీలను హతమార్చారని, మూడు వేల మంది బీసీలపై దాడులు జరిగాయని ఆయన వివరించారు. బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని పక్కదారి పట్టించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని ఆయన మండిపడ్డారు. రాబోయే కాలంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వచ్చాక బీసీల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని వివరించారు. బీసీలపై దాడులు నివారించేందుకు.. బీసీ రక్షణ చట్టం తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా బలహీన వర్గాల కోసమే వినియోగిస్తామని ఆయన అన్నారు. 50 సంవత్సరాలు దాటిన బీసీలు అందరికీ పింఛన్ సౌకర్యం కల్పిస్తామని ఆయన వివరించారు. టిడిపి కూటమి మేనిఫెస్టోలో బీసీలకు పెద్దపీట వేసినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కేసిన శంకర్రావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దొమ్మేటి వెంకట సుధాకర్, పశ్చిమగోదావరి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, పశ్చిమగోదావరి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు తమరపు సత్యనారాయణ, బీసీ నాయకులు కడియాల సూర్యనారాయణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గుబ్బల శ్రీను, మట్టా వెంకట్, అత్తిలి బాబీ, తమరపు పల్లపురావు , పలివేల సీతారాములు, జుత్తిగ సత్యనారాయణ, దాసరి శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి కమీషనింగ్ ప్రక్రియ ప్రారంభం

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె నివాస్

విశాలాంధ్ర - కాకినాడ: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ నెల 05వ తేదీ నుంచి ఈవీఎం యూనిట్లలో బ్యాలెట్ పత్రాల జోడించే కమీషనింగ్ ప్రక్రియ ప్రారంభం కానుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె నివాస్ తెలిపారు. కాకినాడ పట్టణ నియోజకవర్గానికి సంబంధించి కాకినాడ మెక్లారెన్ పాఠశాలలో ఈవీఎం, వీవీప్యాట్స్ కమీషనింగ్ ప్రక్రియ నిమిత్తం చేసిన ఏర్పాట్లను శనివారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె నివాస్, ఎన్నికల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీప్యాట్స్ కమీషనింగ్ ప్రక్రియలో ఈవీఎం యూనిట్‌కు బ్యాలెట్ పత్రాన్ని అనుసంధానం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ కాకినాడ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఈ నెల 05 నుంచి ప్రారంభం కానున్నదని ఆయన తెలిపారు. అనంతరం మెక్లారెన్ పాఠశాల ఆవరణలో కాకినాడ పట్టణం నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ పట్టణం రిటర్నింగ్ అధికారి జె వెంకటరావు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.

గెలుపే లక్ష్యంగా పరమట శ్యామ్ కుమార్ ఎన్నికల ప్రచారం



విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపడమే తమ ధ్యేయమని స్వతంత్ర అభ్యర్థి పరమట శ్యామ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి నడిపూడి, ఈదరపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని, నిత్యం ప్రజల్లో ఉన్న మీ ఇంటి బిడ్డగా నన్ను ఆశీర్వదించి విజిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యసించారు. ప్రచారంలో భాగంగా అడుగడుగునా మహిళల హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఉపాధి హామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యాళ్ల జగ్గారావు, ఇంటూపల్లి నాగబాబు, నాగపు రాంబాబు, జాంగా బుజ్జి, గుత్తులకృష్ణ, తొత్తరముడి నాగేశ్వరరావు, యళ్ల భద్రరావు, నందుల సత్య నాయుడు, బడుగు చందు, పరమట భీమమహేష్, జిత్తుక సచిన్, ఫులుసుగంటి నాని, నక్కా బాలనాగ సురేష్, యళ్ల సత్యనారాయణ, మరియు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

(కెకెడి 4 -5- 2024, కెకెడి పిహెచ్ 7 :

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వాడపల్లి గ్రామంలోని స్వామివారి గోవింద స్వరాలతో మార్మోగిన చందన వెంకన్న క్షేత్రం కోనసీమ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్ర నలుదిక్కుల నుండి భక్తులు తరలివచ్చి ఏడువారాల వెంకన్నను దర్శించుకున్న దివ్య ఆశీస్సులు పొందుతున్నారు. దూర ప్రాంతాల నుండి కాలినడక నుండి వచ్చే భక్తులు శుక్రవారం సాయంత్రానికి ఆలయానికి చేరుకుని ఆలయ ప్రకార మండపంలో సేద తీరుతున్నారు. శనివారం తెల్లవారుజామున గౌతమీ గోదావరిలో తల స్నానాలను ఆచరించి, మొక్కుబడులు చెల్లించుకునే భక్తులు తలనీలాలు స్వామి వారికి సమర్పించుకుని సంప్రదాయ వస్త్రధారణలతో స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రతిక్షణాలు నిర్వహిస్తూ గోవిందా గోవిందా హరి గోవిందా, అనే నామస్వారాలతో ఆలయమంతా మారుమోగినది. స్వామివారి ఆలయ సన్నిధిలో ఐశ్వర్య లక్ష్మీ హోమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి సుప్రభాత సేవ మేలుకొలుపు సేవ, స్వామివారి పుష్పాలంకరణ అనంతరం స్వామివారి మొదటి హారతితో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఏడువారాల నోము నోసుకొనే భక్తులు చందన వెంకటేశ్వర స్వామిని నిలువెత్తు స్వరూపాన్ని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో చిన్నారులతో వెంకటేశ్వర స్వామి చరిత్ర గానంతో నృత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందు తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ బి కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం ఒక రోజే ప్రత్యేక దర్శనం ద్వారా రూ.21,97,600, అన్న దాన ప్రసాదం ద్వారా స్వామి సేవా రూ.2,03,083, లడ్డు విక్రయం ద్వారా రూ.5,10,810, ఆన్లైన్ ద్వారా రూ.1,61,676, భక్తుల విరాళం ద్వారా రూ.2,485, సేవలు వల్ల ఆదాయం రూ. 28,900 మొత్తం 31,04,554, మధ్యాహ్నం మూడు గంటల వరకు వచ్చిన ఆదాయం. ఆలయ కార్యనిర్వహణ అధికారి బి కిషోర్ కుమార్, ఆలయ వద్ద శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఆత్రేయపురం ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.

ఉపాధి కూలీల వేతనం పెంచాలి

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

విశాలాంధ్ర - పెంటపాడు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం వారు జీవన ప్రమాణ స్థాయి పెంచలా వేతనం రోజు కూలి 600 ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్‌లో మూడు లక్షల కోట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే లక్ష్మణరావు అన్నారు. ఆయన శనివారం పెంటపాడు మండలం వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనిచేసిన ప్రాంతాలలో సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 80 శాతం ఉపాధి కూలీలుగా ఉన్నారు. ఈ చట్టం చాలా ఉపయోగకరంగా ఉన్నదని అన్నారు. 2019 నుండి జాతీయ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తూ వస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు 80% పేద ప్రజలు ఇబ్బందులకు గురి చేస్తూ, 20% ఉన్న బడా పెట్టుబడిదారులకు కార్పొరేటర్లకు, పారిశ్రామికవేత్తలకు బ్యాంకు రుణాలు, తెచ్చుకున్న అప్పులకు రుణమాఫీ లక్షల కోట్లు రద్దు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని, దాన్ని అనుసరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు వాటికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతులకు కృషి

విశాలాంధ్ర - కలిదిండి : అగ్నికుల క్షత్రియ గ్రామాల మౌలిక వసతులకు కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎన్డీఏ కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ అన్నారు. శనివారం కలిదిండి కళ్యాణి ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ అగ్నికుల క్షత్రియుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అగ్నికుల క్షత్రియ సంఘీయులందరూ ఐక్యతతో పనిచేసి ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్డీఏ కూటమి అధికారంలో రాగానే అగ్నికుల క్షత్రియ గ్రామాలకు త్రాగునీరు రోడ్లు తదితర సమస్యలను పరిష్కారానికి తన వంతు కృషి చేసి అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ రాష్ట్ర సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడి రవీంద్ర నాథ్ ఠాగూర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం లో ఉన్నప్పుడే అగ్నికుల క్షత్రియ మత్స్యకార గ్రామా లకు న్యాయం జరిగిందని అన్నారు. ఆదరణ పథకం కింద వలలో పడవలు ఇచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు స్వచ్ఛ ఆంధ్ర మాజీ వైస్ చైర్మన్ సిఎల్. వెంకట్రావు వెంకట్రావు, సంఘాని గంగాధరరావు, నాగిడి వీరబ్రహ్మం, తిరుమణి శశిదేవి, కొల్లాటి మారాజు, సత్యనారాయణ, మోకా వెంకటేశ్వరరావు, ఒడుగు గోపాలం, నడకుదుటి గణపతి, కొల్లాటి నాగరాజు, చింత దుర్గారావు, కానుకొల్లు రాంబాబు, అల్లూరు సన్యాసిరావు పాల్గొన్నారు.

6న వేమగిరిలో ప్రధాని మోదీ సభ

రెండు లక్షలు మంది జనం వస్తారన్న అంచనాతో ఏర్పాట్లు
బిజెపి నేతలు బొమ్ముల దత్తు, కాశీవిశ్వనాథరాజు, కోడూరి వెల్లడి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 6వ తేదీ సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ రాజమండ్రి వస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు, ప్రోగ్రాం ఇంచార్జి కోడూరు లక్ష్మినారాయణ, కో ఆర్డినేటర్ కాశి విశ్వనాథ్ రాజు వెల్లడించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు వేమగిరి జాతీయ రహదారిని అనుకుని ఏర్పాటుచేసే బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారని చెప్పారు. విజయ శంఖారావం పేరిట నిర్వహించే ఈ సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. స్థానిక క్వారీ ఏరియాలోని నగర బిజెపి కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈసభకు రెండు లక్షల మందిని జనాన్ని సమీకరిస్తున్నట్లు కోడూరి చెప్పారు. రాజమండ్రి, కాకినాడ, అమలాపురం జిల్లాలతో పాటు ఏలూరు, నరసాపురం ప్రాంతాలకు సంబంధించి ఏర్పాటుచేస్తున్న ఈ సభకు ఇంకా ఎక్కువమంది వచ్చే అవకాశం ఉందన్నారు. కాశీ విశ్వనాథ రాజు మాట్లాడుతూ ఈనెల 6,7తేదీల్లో రెండురోజుల రాష్ట్ర పర్యటనలో భాగంగా 6వ తేదీ మధ్యాహ్నం 2. 55గంటలకు మోదీ రాజమండ్రి చేరుకుంటారని, ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మాట్లాడిన తర్వాత 4. 30గంటలకు ఇక్కడ నుంచి అనకాపల్లి వెళ్తారని చెప్పారు. రాజమండ్రి ఎంపీగా పోటీచేస్తున్న దగ్గుబాటి పురంధేశ్వరి ఇప్పటికీ ఏడు నియోజక వర్గాల్లో ఒక దఫా ప్రచారం పూర్తయి, రెండవ దఫా ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి సమయంలో మోదీ సభతో మరింత ఉత్సాహం నెలకొంటుందని ఆయన తెలిపారు. కేంద్రంలో మోదీ సారథ్యంలో ఎన్డీయే మరోసారి అధికారంలోకి రావడం ఖాయమైన నేపథ్యంలో రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటె, అభివృద్ధి వేగంగా సాగుతుందని, అందుకే చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడనుందని ఆయన ధీమాగా చెప్పారు. రాజమండ్రి ఎంపీగా పురంధేశ్వరి నెగ్గడం ఖాయమని ఇప్పటికే పలు సర్వేలు చెప్పాయని విశ్వనాథరాజు పేర్కొంటూ భారీ మెజార్టీ వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. బిజెపి పోటీ చేసే మొత్తం ఆరు లోక సభ స్థానాల్లో విజయం వరిస్తుందని ఆయన అన్నారు. పార్టీ నాయకురాలు రేలంగి శ్రీదేవి పాల్గొన్నారు.

అభివృద్ధా.. విధ్వంశమా..!!

విశాలాంధ్ర - కాకినాడ : సమర్ధ పాలన కావాలా, రాక్షస పాలన కావాలా..అభివృద్ధా కావాలా.. విధ్వంసం కావాలా.. ప్రజలే తేల్చుకోవాలని, వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే చేసేదేమీ లేదని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు నానాజీ అన్నారు. శనివారం కాకినాడ రూరల్ కొత్తూరు సెంటర్ నుండి రోడ్ షో ప్రచార యాత్ర కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ప్రచార యాత్ర కొత్తూరు, రమణయ్యపేట గ్రామాల్లో జోరుగా సాగింది. కార్యకర్తలు నాయకులు అభిమానాన్ని చాటుతూ ఆయన్ను గజమాలతో సత్కరించారు. రోడ్ షోతో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ తరపున కాకినాడ రూరల్‌లో గెలిచిన కన్నబాబు గత ఐదేళ్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి పూర్తిగా అక్రమాలకు అన్యాయాలకు పాల్పడ్డాడన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఆశాజీనికంగా ఉందని, ప్రజలంతా ఎలక్షన్లు ఎప్పుడు వస్తాదా అని ఎదురు చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం రాగానే అభివృద్ధి, సంక్షేమంతో కాకినాడ రూరల్‌ను ప్రగతి పదం వైపు నడిపిస్తానన్నారు. కూటమి ప్రభుత్వాన్ని కోరుకునే ప్రతి ఒక్కరు ఆరో నెంబర్ గల గాజు గ్లాస్‌కు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పింకే శ్రీనివాస్ బాబా, రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి, నులుకుర్తి వెంకటేశ్వరరావు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలోకి కొనసాగుతున్న చేరుకులు :

పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి కాకినాడ రూరల్‌లో జనసేన పార్టీలోనికి వేలాదిగా తరలివస్తున్నారని కూటమి అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. గొర్రిపూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు అన్నవరం ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ కటకం వీరేశ్వర రావు, 6వ వార్డ్ నెంబర్ శివకోటి శ్రీనుబాబుతో పాటు 15 మంది వైసిపి కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారు. రమణయ్యపేట ఎఫ్సిఐ కాలనీకి చెందిన కాలనీకి చెందిన వైసిపి నాయకులు అశ్వద్, దుర్గ, అరుణలతో పాటుగా పది మంది జనసేన పార్టీలోకి చేరారు. వీరందరినీ కూటమి అభ్యర్థి పంతం నానాజీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జగన్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు..

ఎంపీ అభ్యర్థి ఉమా బాల...

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : గత ఐదు సంవత్సరాలు కాలంలో రాష్ట్రంలో జగన్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై పార్టీలో జాయిన్ అవుతున్నారని, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమ బాల అన్నారు. శనివారం తన కార్యాలయంలో భీమవరం 12వ వార్డుకు చెందిన అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్.డి ప్రసాద్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైయస్ జగన్ పేదల పక్షపాతి అని ఆయన చేసిన పథకాలను మెచ్చి పార్టీలోకి వస్తున్నారని, ఈసారి కూడా జగన్‌ని గెలిపించుకుంటే అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. అనంతరం ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హర్ష మణికంఠ, లాయర్ ఈజె, చిన్నమీరం రాజేష్, సిహెచ్ బోస్, అఖిల్ గాంధీ, సుధాకర్, శేఖర్, ఎల్ సతీష్, రమణ, టేకు రాజేష్, ఉండి హేమంత్, మల్లవరం శ్రీను, జె.ఈశ్వరరావు, విజయ్ కాంత్, చిప్పాడ శ్రీను, దావీరు, ఆశీర్వాదం, పెదపేట శ్రీను, చిన్న మీరం, చిన్నమీరం సురేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : ప్రయాణీకులందరికీ ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం, ప్రయాణావసరాలు తీర్చడమే కాకుండా ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రతి పదిహేను రోజులకు అందిస్తోందని డిపో మేనేజర్ వై.ఎస్.ఎన్.మూర్తి అన్నారు. లక్కీడిప్ కార్యక్రమంలో భాగంగా ప్రయాణికులను ఉద్దేశించి డిపో మేనేజర్ మాట్లాడుతూ సురక్షిత ప్రయాణం కొరకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయండి, విలువైన బహుమతులను పొందండి అని వివరించారు. లక్కీ డీప్ విజేతలకు తాడేపల్లిగూడెం జీవి మాల్, షాప్ అండ్ సెలబ్రేట్ ఆర్థిక సౌజన్యంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, యూనియన్ నాయకులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఉపాధి పథకంలో చేసిన పనులకు నిధులు విడుదల

విశాలాంధ్ర - లింగపాలెం: లింగపాలెం మండలంలో ఎన్నికల నిబంధనలకు ముందు చేసిన 43 పనులకు ఒక కోటి 87 వేల రూపాయిలు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. 2023 డిసెంబర్ నుంచి 2024 ఫిబ్రవరి వరకు నిర్మాణాలు చేసిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలకు ఈ నిధులను కేటాయించినట్లు ఎంపీడీవో రాంబాబు, ఏపీవో వరలక్ష్మి తెలిపారు. వీటికి సంబంధించి ఎన్నికల నిబంధన ప్రకారమే నిధులు విడుదలైనట్లు పేర్కొన్నారు.

పింఛన్‌దారులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : యూనియన్ బ్యాంక్ వద్దకు పింఛన్ల కోసం వచ్చిన వృద్ధులకు మానవతా శాఖా సంస్థ సభ్యులు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన ప్రజా దాహార్తిని తీర్చడం కోసం దాతల సహాయ సహకారాలతో మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని మానవతా సంస్థ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నక్క బాబి, వి ఎస్ ఎన్ స్వామి, దారం రవి పాల్గొన్నారు.

ఇన్సులిన్ సిరంజిలు అందించిన 'ఆర్యవైశ్య' నేత సునీల్

విశాలాంధ్ర - నల్లజర్ల : మండలం మానవతకు అర్థం పరమార్థం చేకూర్చే విధంగా నల్లజర్లకు చెందిన ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సునీల్ ముందుకొచ్చి ప్రభుత్వాసుపత్రికి అవసరమైన ఇన్సులిన్ సిరంజీలను అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు మూడు వేల రూపాయలు విలువైన ఇన్సులిన్ సిరంజీలను వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ రాష్ట్ర అదనపు కోశాధికారి చీమకుర్తి కృష్ణకిషోర్ చేతుల మీదుగా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావుకు అందజేశారు. ప్రభుత్వాసుపత్రిలో అవసరమైన ఇన్సులిన్ సిరంజీల ఆవశ్యకత అవసరం తెలుసుకున్నా ఆర్యవైశ్య సంఘం యువజన నేత చల్లంచర్ల నాగ వెంకట సత్య సునీల్ తక్షణమే స్పందించారు. పదుగురికోసం పనిచేసే ఇన్సులిన్ సిరంజీలను అందించేందుకు మానవత్వంతో స్వచ్ఛంధ్ధంగా ముందుకొచ్చిన సునీల్ ని వాసవి క్లబ్ నాయకులు కృష్ణ కిషోర్ తో పాటు పలువురు అభినందించారు. అడిగితే చేసేది సాయమని, అడగకుండానే ఆసుపత్రికి అవసరమైన ఇన్సులిన్ సిరంజీలను అందజేసిన యువనేత సునీల్ కు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ గంగాధరరావు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పలివెల ప్రసాదరావు, వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జి.వి.వి.ప్రసాద్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనం కోసం శారీరక వ్యాయామం తప్పనిసరి

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక రంగరాయ వైద్య కళాశాలలోని టెన్నిస్ మైదానంలో కాకినాడ ఐడిఎ మరియు కాకినాడ టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యాన జాతీయ ఫిట్నెస్ దినోత్సవ వేడుకల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐడిఎ సిడిహెచ్ కన్వీనర్ డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" ప్రతి సంవత్సరం మే రెండవ శనివారం జరుపుకునే జాతీయ ఫిట్‌నెస్ దినోత్సవం ఆధునిక సమాజంలో శారీరక దృఢత్వంపై పెరుగుతున్న అవగాహన మరియు ప్రాముఖ్యతకు నిదర్శనంగా నిలుస్తుంది అని, శారీరక, భావోద్వేగ మరియు మానసిక దృఢత్వాన్ని సూచిస్తుంది అని, ఫిట్‌నెస్ యొక్క శారీరక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు, ఇది మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. ప్రతి రోజు పెద్దలు కనీసం 150 నిమిషాల మితమైన తీవ్రత శారీరక శ్రమ లేదా 75 నిమిషాల తీవ్రమైన శారీరక శ్రమలో పాల్గొనాలి అని, పిల్లలు ప్రతి రోజు కనీసం ఒక గంట మితమైన లేదా తీవ్రమైన శారీరక శ్రమలో పాల్గొనాలి అని, ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాల పాటు శారీరకంగా చురుకుగా ఉండాలని అన్నారు. మన ఆహార అలవాట్లలో చక్కెరను నివారించుట, శక్తితో కూడిన ఆహార పదార్థాల వినియోగాన్ని పెంచడం మంచిదని అన్నారు. కాకినాడ టెన్నిస్ అకాడమి కోచ్ పుప్పాల రామ్ కుమార్ మాట్లాడుతూ ఈ అకాడమిలో చాలా మంది బాలబాలికలు ప్రతి రోజూ ఉదయం ఆరు గంటల నుండి ఎనిమిది గంటల వరకు టెన్నిస్ క్రీడా శిక్షణతో పాటు గంట సేపు వ్యామమం చేయిస్తున్నామని, తద్వారా వీరందరికీ మంచి దేహ దారుఢ్యముతో పాటు మానసిక ఉల్లాసము లభిస్తున్నదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ నెల రోజుల శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. కాకినాడ ఐడిఎ అధ్యక్షుడు డా నాగేంద్ర మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో ఎరుపు మాంసం మరియు ప్రాసెస్ చేసిన మాంసాల వినియోగాన్ని పరిమితం చేయడం, మద్య పానీయాలను, ధూమపానం మానివేయడం మన ఆరోగ్యానికి మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, సహాయ కోచ్‌లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.